

# సూర్య

www.suryaa.com

నేటి దినపత్రిక

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

బుధవారం 10 డిసెంబర్ 2025 పేజీలు 8





## తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

- తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం
- రేపే పంచాయతీ ఎన్నికలు, కౌంటింగ్, ఫలితాలు
- 168 సర్పంచ్ స్థానాల్లో 530 అభ్యర్థులు పోటీ
- 1,340 వార్డు స్థానాల్లో 3,379 అభ్యర్థులు బరిలో
- ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం, వీటిలో ఐదు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవం

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : మొదటి విడతలో రాజేంద్రనగర్, షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందు కోసం జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే బ్యాలెట్ పేర్లు, బాక్సుల తరలింపు పూర్తియింది. ఎన్నికల ప్రక్రియలో సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుంది. రెండు గంటల నుంచి సాయంత్రం

మిగతా 2లో

## గ్లోబల్ సమ్మిట్ సక్సెస్




- పోటెత్తిన సందర్శకులు, అతిథులను ఇంప్రెస్ చేసిన రోబో
- ఆకట్టుకున్న స్టాల్స్, డ్రోన్ విజువల్స్, అధిరిపోయిన వంటకాలు
- సీఎం రేవంత్‌రెడ్డి పలు సంస్థలతో ఒప్పందాలు, సినీ ప్రముఖలతో సమావేశం
- తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ విడుదల

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్9) : ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహించిన గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ప్రపంచస్థాయి కంపెనీలు, దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తల దృష్టిని అమితంగా ఆకట్టుకుంది. ప్రముఖ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ముందుకు వచ్చాయి. సమ్మిట్‌లో భాగంగా రెండో రోజు మంగళవారం సినీ ప్రముఖులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సెషన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రముఖ హీరో చిరంజీవి, నిర్మాతలు అల్లు అరవింద్, సురేష్‌బాబు, దిల్‌రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమల, పలువురు తెలుగు, హిందీ ప్రముఖలు పాల్గొన్నారు. సమ్మిట్‌కు మంత్రి కొండా సురేఖ ఇందిరమ్మ చీరలో వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమ్మిట్‌లో నిర్వహించిన హెరిటేజ్, కల్చర్, ఫ్యూచర్ రెడీ టూరిజం సెషన్‌లో మంత్రి కొండా సురేఖతో కలసి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. దేశంలోనే తెలంగాణకు మంచి చారిత్రక వారసత్వ సంపద ఉందని జూపల్లి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఫిరోజ్ సా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు,

మిగతా 2లో

## జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి విడత ఎన్నికలకు సంబంధించి మూడవ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బంది జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎన్నికల సంఘం నిబంధనలను

మిగతా 2లో

## కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ

- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం లక్ష్మీబాయి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించ బడ్డాయి.



## ముగిసిన తొలివిడత ప్రచారం



**తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** పంచాయతీ ఎన్నికల తొలి విడత పోరు తుది దశకు చేరుకుంది. తొలి విడతలో మండలంలో గౌతపూర్, చెంగోల్, పర్వతాపూర్ ,చింతామణి పట్నం, అల్లాపూర్,చంద్రమంచా,చిట్టి ఘనపూర్, కరణ్ కోట్, ఓగిపూర్, సిరిగిరి పెట్, కోట బాస్ పల్లి, మిట్ట బాచుపల్లి ,గుంతా బాస్ పల్లి, మల్కాపూర్, కొత్తలాపూర్, సంగం కలాం, జినుగుర్తి ,సంకిరేట్పల్లి ఉదండాపూర్, గుండ్లమడుగు తండ, అంతారం ,ఖాజాపూర్, అంతారం తాండ ,బిజ్వార్, నారాయణపూర్, గోనూర్ వీరిషిటిపల్లి, ఎల్‌మేకన్య,చెంగిస్పూర్ 27 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం
10 డిసెంబర్ 2025

# తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

వరకు కౌటింగ్, ఫలితాలు వెల్లడించనున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ సెంటర్లలో వెబ్‌కాస్టిక్ నిర్వహిస్తున్నారు. స్టేజ్–1, స్టేజ్–2 ఆర్వోలు, పీవోలు, ఓపీవోలు కలుపుకుని 3,536 అవసరం ఉండగా 4,243 ఉన్నారు. 20 శాతం (707) రిజర్వ్‌లో ఉన్నారు.

తొలి విడతలో 174 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 168 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 530 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అలాగే 1,530 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 190 వార్డు స్థానాలు ఏకగ్రీవం మిగతా 1,340 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 3,379 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

**ఏకగ్రీవమైన సర్పంచ్ స్థానాలివే..**

జిల్లాలోని ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఫరూక్‌నగర్, కేశంపేట, నందిగామ మండలంలో ఒక్కో గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా కొందుర్గు మండలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవమయ్యాయి. కేశంపేట మండలంలోని దేవునిగుడి తండా, కొందుర్గు మండలంలో చెరుకుపల్లి, పాత అగిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, నందిగామ మండలంలోని కన్హా ఏకగ్రీవమయ్యాయి.

**190 వార్డులు ఏకగ్రీవం..**

జిల్లాలో 190 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అత్యధికంగా ఫరూక్‌నగర్ మండలంలో 59 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా అత్యల్పంగా నందిగామ మండలంలో 11 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఏకగ్రీవం అయిన వాటిలో చౌదరిగూడ మండలంలో 31, కేశంపేటలో 25, కొందుర్గులో30, కొత్తూరులో 22, శంషాబాద్ మండలంలో 12 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి.

మొదటి విడతలో ఎన్నికలు జరిగే వార్డుస్థానాలు బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు

| మండలం | ఎన్నికలు జరిగే వార్డులు | అభ్యర్థులు |
|---|---|---|
| ఫరూక్‌నగర్ | 351 | 888 |
| చౌదరిగూడెం | 173 | 430 |
| కేశంపేట | 235 | 590 |
| కొందుర్గు | 156 | 394 |
| కొత్తూరు | 88 | 202 |
| నందిగామ | 159 | 390 |
| శంషాబాద్ | 178 | 485 |
| మొత్తం | 1,340 | 3,379 |

పోలింగ్ సిబ్బంది వివరాలు..

| కేటగిరి | అవసరం | 20శాతంరిజర్వ్ | మొత్తం |
|---|---|---|---|
| జీపీ స్టేజ్–1 ఆర్వోలు | 52 | 10 | 62 |
| జీపీ స్టేజ్–2 ఆర్వోలు | 174 | 35 | 209 |
| పీవోలు | 1,530 | 306 | 1,836 |
| ఓపీవోలు | 1,780 | 356 | 2,136 |
| మొత్తం | 3,536 | 707 | 4,243 |

మొదటి విడతలో ఎన్నికలు జరిగే ఏడు మండలాల్లో ఓటర్ల వివరాలు

| మండలం | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| ఫరూక్‌నగర్ | 25,396 | 25,704 | 04 | 51,104 |
| చౌదరిగూడెం | 13,020 | 12,845 | 04 | 25,869 |
| కేశంపేట | 18,316 | 18,631 | 0 | 36,947 |
| కొందుర్గు | 11,680 | 11,979 | 0 | 23,659 |
| కొత్తూరు | 8,454 | 8,358 | 01 | 16,813 |
| నందిగామ | 13,732 | 13,826 | 03 | 27,561 |
| శంషాబాద్ | 16,488 | 16,825 | 0 | 33,313 |

మొదటి విడతలో..
ఏకగ్రీవమైన వార్డు స్థానాలివే

| | |
|---|---|
| ఫరూక్‌నగర్ | 59 |
| చౌదరిగూడెం | 31 |
| కేశంపేట | 25 |
| కొందుర్గు | 30 |
| కొత్తూరు | 22 |
| నందిగామ | 11 |
| శంషాబాద్ | 12 |
| మొత్తం | 190 |

మొదటి విడతలో ఎన్నికలు జరిగే సర్పంచ్ స్థానాలు
బరిలో నిలిచే అభ్యర్థుల వివరాలు

| మండలం | ఎన్నికలు జరిగేవి | అభ్యర్థులు |
|---|---|---|
| ఫరూక్‌నగర్ | 46 | 152 |
| చౌదరిగూడెం | 24 | 68 |
| కేశంపేట | 28 | 88 |
| కొందుర్గు | 19 | 70 |
| కొత్తూరు | 12 | 32 |
| నందిగామ | 18 | 53 |
| శంషాబాద్ | 21 | 67 |
| మొత్తం | 168 | 530 |

ఫరూక్‌నగర్

| మండలం | బ్యాలెట్ బాక్స్‌లు |
|---|---|
| కొత్తూరు | 155 |
| నందిగామ | 240 |
| కేశంపేట్ | 354 |
| కొందర్గు | 252 |
| చౌదరిగూడ | 274 |
| ఫరూక్‌నగర్ | 549 |
| శంషాబాద్ | 276 |
| మొత్తం | 2,100 |

మొదటి విడతలో..
ఏకగ్రీవమైన సర్పంచ్ స్థానాలివే

| మండలం | ఏకగ్రీవం |
|---|---|
| ఫరూక్‌నగర్ | 01 |
| కేశంపేట | 01 |
| కొందుర్గు | 03 |
| నందిగామ | 01 |
| మొత్తం | 06 |

# గ్లోబల్ సమ్మిట్ సక్సెస్..!

**మొదటిపేజీ తరువాయి...**



ఎఫ్ఎంసీజీ, రియల్ ఎస్టేట్, ఆయిల్ ఫామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబర్చింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. క్రీడాకారులపై ఆశలు పెట్టుకున్నామని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. 2047 ఒలింపిక్ గోల్డ్‌క్వెస్ట్ ప్యానెల్ డిస్కషన్‌లో మంత్రి శ్రీహరి, మంత్రి అజారుద్దీన్‌లతో పాటు క్రీడాకారులు పీవి సింధు, గుత్తా జ్వాల, గోపిచంద్, అంబటి రాయుడు, అనిల్ కుంబ్లే పాల్గొన్నారు. అన్ని రంగాల్లో విస్తరించిన కృత్రిమ మేధ త్వరలో ఫార్మారంగంలోకి పూర్తి స్థాయిలో రానుందని ఫార్మాడెమ్ సొల్యుషన్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవిశేఖర్ తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, అగ్రనటుడు చిరంజీవి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు పాల్గొన్నారు.




**భారీగా ఉద్యోగాలు వచ్చేలా ఫ్యూచర్ సిటీ : మంత్రి శ్రీధర్‌బాబు**

భారీగా ఉద్యోగాలు వచ్చేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్‌గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13500 ఎకరాల్లో గ్రీన్‌సిటీగా అభివృద్ధి చేస్తామని, ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలుతో అనుసంధానిస్తామని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతమని చెప్పారు.

**గ్లోబల్ సమ్మిట్‌కు సందర్శకులు పోటెత్తారు.**

**సమ్మిట్‌లో ఆకట్టుకున్న స్టాల్స్..**

గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. 27 స్టాల్స్ ఏర్పాటు చేశారు. తెలంగాణ హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, ఇందిరా మహిళాశక్తి, కరీంనగర్ నగిషీ, ఇక్కత్ ఫ్యాబ్రిక్, చేర్యాల పెయింటింగ్స్, తర హ్యాండీ క్రాఫ్ట్స్ వాటి ప్రత్యేకతలను స్టాల్స్ నిర్వహకులు విదేశీ ప్రతినిధులకు వివరించారు. ఒక్కో స్టాల్ ఒక్కో అడ్వాన్స్డ్ టెక్నాలజీ వాటి ఇన్నోవేషన్స్ ప్రదర్శించాయి. హ్యూమన్ డ్రోన్ సందర్శకులను అందరినీ ఆకట్టుకుంది. ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో స్టాఫ్, సిబ్బంది విద్యార్థులు దీన్ని తయారు చేశారు. ఈ హ్యూమన్ డ్రోన్ వంద కేజీల వరకు బరువును మోసుకెళుతుంది. 20–30 కిలో మీటర్ల వేగంతో నడుస్తుంది. పర్యాటక రంగంలో రామోజీ ఫిల్మ్‌సిటీ అగ్రగామిగా నిలుస్తుందని ఆ సంస్థ ప్రెసిడెంట్ ఏవీ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టాల్‌లో ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. సమ్మిట్‌లో రాష్ట్ర పోలీస్‌శాఖ ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసింది. ఇందులో వివిధ రకాల డ్రోన్లను ప్రదర్శనకు ఉంచారు. మేడారం జాతరలో ఏఐ డ్రోన్లను వినియోంచనున్నట్లు అధికారులు తెలిపారు.

**ఆకట్టుకున్న డ్రోన్ విజువల్స్..**

ఫ్యూచర్ సిటీకి సంబంధించిన డ్రోన్ విజువల్స్ అందరినీ అకట్టుకున్నాయి. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్, భారీ స్క్రీన్లు, త్రీడీ యానిమేటెడ్ చిత్రాలు, భారీ ఎల్ఈడీ లైట్లు, డిజిటల్ హంగులతో చూపరులను కట్టిపడేశాయి. విజువల్స్ సమ్మిట్ ఆడంబరాన్ని తెలియజేశాయి.

**ఆహా ఏమి రుచులు..**

గ్లోబల్ సమ్మిట్‌కు దేశ, విదేశాల నుంచి డెలిగేట్స్ హాజరయ్యారు. వచ్చిన ప్రముఖులకు తెలంగాణ సంప్రదాయ వంటకాల రుచి చూపించింది. గ్లోబల్ డెలిగేట్స్‌కు లోకల్ రుచులను పరిచయం చేసింది. అతిథులకు సర్వ్ చేసిన విందులో హైదరాబాద్ బిర్యానీతో పాటు మటన్, నాటుకోడి మాంసంతో ప్రత్యేకంగా చేయించిన పేమస్ వంటకాలు ఉన్నాయి. ఇందులో మటన్ కుర్మా, మటలన్ హలీమ్ వంటివి ఉన్నాయి. అలాగే చేపల పులుసు కూడా ప్రత్యేకంగా వడ్డించారు. గ్రిల్డ్ ఫిష్, రోస్ట్ చికెన్ వంటి వంటకాలను కూడా సర్వ్ చేశారు. శాఖహారులకు పత్ర్యేకంగా వంటకాలను వడ్డించారు. సదస్సుకు హాజరైన అతిథులకు తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోయేలా గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే డెలిగేట్లకు ప్రత్యేక సావనీర్‌లతో కూడిన బహుమతిని అందించారు. సమ్మిట్ లోగోతో కూడిన సావనీర్ కిట్‌లను వ్యాపార దిగ్గజాలు, కార్పొరేట్ నాయకులకు అందజేశారు. ప్రతి కిట్‌లో తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రతిబింబించేలా వస్తువులు ఉన్నాయి. ఈ కిట్‌లో పోచంపల్లి, శాలువాలు, చెరియాల్ మాస్కులు, హైదరాబాదీ అత్తర్, హైదరాబాదీ ముత్యాలతో తయారు చేసిన బ్రాస్‌లెట్‌లు, చెవిపోగులు వంటి ఆభరణాలు ఉన్నాయి. ఫుడ్ బాస్కెట్‌లో తెలంగాణ రుచులను ప్రతిభించిచేలా మహువా లడ్డూలు, సకినాలు, బాదం కీ జాలి, ఇప్పు పువ్వులడ్డు మక్క పేలాలు వంటివి ఉన్నాయి.

# జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**మొదటిపేజీ తరువాయి...**

అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. మొదటి విడత 8 మండలాలకు సంబందించి 262 గ్రామా పంచాయతీలకు గాను 37 గ్రామా పంచాయతీలు ఏకగ్రీవం కాగా, మిగతా 225 గ్రామ పంచాయతీ లు, వార్డ్స్ 1912 లకు ఎన్నికలు నిర్వహించబడతాయని తెలిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు 2351, ఓ.పీ.ఓ 2743, టూ మెంబర్ టీం 1607, త్రి మెంబర్ టీం 288, ఫోర్ మెంబర్ టీం 17 లను మొత్తం 1912 సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు




కలెక్టర్ సుదీర్,డి ఆర్‌డిఓ శ్రీనివాస్ ,డిఆర్‌ఓ మంగి లాల్, డీపీఓ జయసుధ, నోడల్ అధికారి మాధవ రెడ్డి, డిఇఓ రేణుకా దేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తొలివిడత ప్రచారం

**మొదటిపేజీ తరువాయి...**

ఎన్నికలు జరగనున్నాయి.

ఆరు గ్రామ పంచాయతీ సర్పంచులు వార్డు నెంబర్లు ఏకగ్రీవం ఆరు గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్లు ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 48 గంటల ముందే ఎన్నిక ప్రచారాన్ని ముంగించాల్సి ఉండగా మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల ప్రచారానికి తేరపడింది. మరో వైపు మంగళవారం సాయంత్రం నుంచే ఎన్నికలు జరిగే గ్రామల్లో మద్యం షాపులు మూసివేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఉండేందుకు మద్యం షాపులను మూసి వేస్తున్నారు. వారం రోజులుగా ఎన్నికల ప్రచారం చేసిన పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేసుకుంటున్నట్లు సమాచారం. ఓటర్ల మచ్చిక చేసుకోవటానికి ఎన్నికల మందు రోజు రాత్రి, తెల్లవారుజామున మద్యం, నగదు పంపిణీ చేయటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. మరో వైపు అధికార యంత్రాంగం పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లల్లో నిమగ్నమై ఉంది. పోలింగ్ నిర్వహించే పి ఓ లు, ఏపీవోలు , లకు శిక్షణ ఇచ్చారు. మండలాన్ని జోన్లు, రూట్లుగా విభజించారు. పోలింగ్ సామగ్రిని మండల కేంద్రంలో ప్రత్యేక గదుల్లో భద్రపరిచారు. బందోబస్తు కోసం పోలీసులను పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించారు. మండల కేంద్రాల్లో డిస్టిబ్యూషన్, రికవరీ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం నుంచి పోలింగ్ సామగ్రి, ఉద్యోగులను గ్రామ పంచాయతీలకు తరలించేందుకు. ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనల చోటు చేసుకోకుండా ముందస్తుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పుడ్‌బాల్ గుర్తుకు ఓటు వేసి సుమిత్రను
# భారీ మెజార్టీతో గెలపిద్దాం



పెద్దేముల్ మండల ఓంలానాయక్‌తండాల్లో ఎమ్మెల్యే సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర

- ఎమ్మెల్యే సహకారంతో తండాను అభివృద్ధి పరుచకుందాం
- సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర



సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 09)**: పెద్దేముల్ మండల ఓంమ్లనాయక్‌తండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర, పుడ్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని ఓంమ్లానాయక్ తండా నాయకులు అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓంలానాయక్‌తండాకు చెందిన బీజేపీ– బీఆర్ఎస్ నాయకులు తాండూరు ఎమ్మెల్యే సమంక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర తెలియచేశారు. ఏది ఏ మైన సుమిత్రను గెలపించడం ఖాయమన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదని, కనీసం మౌళిక వసతులు కూడ సమకూర్చక పోయారని గుర్తు చేశారు. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్‌ను గెలపిస్తే తండాల్లో ప్రతి పని చేసుకోవచ్చన్నారు. సోమవారం ఓంమ్లనాయక్‌తండాలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఓంమ్ల నాయక్ తండా సుమిత్రను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీని గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చేసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి సుమిత్రతో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తండాల రూపురేఖలు మార్చుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో
# ప్రజలను మోసం చేస్తుంది




పెద్దేముల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

- పెద్దేముల్‌లో నర్సిములు గెలపు ఖాయం
- మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 09)**: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని తాండూరు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతి ఎన్నికల సందర్భంగా పెద్దేముల్ మండల కేంద్రంలో చివరి రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రెడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హమీలు ఏ ఒక్కటి సక్రమంగా లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో గద్దె నె క్కి ప్రజలను మోసం చేసిందన్నారు. మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఒక్క సారి మోసపోయిన ప్రజలు గోస పడుతున్నారని రోహిత్‌రెడ్డి తెలియచేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతి ఎన్నికల్లో మళ్లీ మోసం చేయాలని చుస్తుందన్నారు. పంచాయతి ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. రాబోయోది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. కనీసం రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం యూరియ ఎరువులు ఇవ్వడానికి కూడ చేతకాలేదన్నారు. గ్రామ పంచాయతి ఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ది చేప్పాలని అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరచిని నర్సిములును భారీ మెజార్టీతో గెలపించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు నరేష్‌రెడ్డి,కిషన్‌రావు, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ దావ్యరి విష్ణువర్ధన రెడ్డి, శిబ్లి, సత్తార్‌ఖాన్,కుమ్మరి విఠల్, ఉపేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తున్న ఇద్దరిపై కేసులు,
# ఒక్కరు రిమాండ్,పరారీలో మరొక్కరు

- 108 గంజాయి మొక్కలు స్వాధీనం
- అబ్కారీ అధికారులు వెల్లడి



గంజాయి స్వాధీనం చేసుకున్న దృశ్యం.

**తాండూరు,మేజర్‌న్యూస్(డిసెంబర్9):** తాండూరు అబ్కారీ స్టేషన్ పరిధిలోని కోట్ పల్లి మండలం బర్వాద్ గ్రామ పరిధిలో ఒక్క వ్యవసాయపొలంలో గంజాయి సాగు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై అబ్కారీ అధికారులు కేసులు నమోదు చేశారు. ఇందులో ఒక్కరిని అరెస్ట్ చేసి రిమాండ్ చేయగా మరొక్కరు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబందించిన వివరాలను మంగళవారం నాడు తాండూరు టౌన్‌లోని అబ్కారీ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికారులు వెల్లడించారు. బర్వాద్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పెంటయ్య పొలంలో గంజాయి సాగు చేస్తుండగా 108మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇందుకు గాను పెంటయ్యతో పాటు ఆయన కొడుకు ప్రభాకర్ పై కేసులు నమోదు చేసి ప్రభాకర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా పెంటయ్య పరారీలో ఉన్నట్లు చెప్పారు. ఈ వివరాలను జిల్లా మద్య నిషేధ అధికారి విజయభాస్కర్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో తాండూరు ఇంచార్జి అబ్కారీ సీఐ రాణి, డీటీఫ్ ఎస్ఐ ప్రేమ్ కుమార్ రెడ్డి, ఎస్ఐలు నిజమోద్దీన్, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్
# మీడియా అధ్యక్షులుగా జి. వేణు గౌడ్




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 09):** జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా టిడ బ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు వేణుగౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ అంబేద్కర్ భవన్‌లో మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ మూడోవ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మేడ్చల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా జి. వేణు గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా జి. వేణు గౌడ్ మాట్లాడుతూ అనుక్షణం ప్రజలకు జర్నలిస్టులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. త్వరలో ఎల్బీనగర్ జోనల్ కమిటీ ఘట్కేసర్, పోచారం కమిటీలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టుల అభివృద్ధి కోసం నిరంతరం అందుబాటులో ఉండి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్తీక్, తాల్క రాములు, భాగ్య, స్వప్న, జహీరుద్దీన్, బొడ్డు నర్సింగరావు, లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

## కొల్తూర్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్09):** మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూర్ గ్రామంలో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ వీరేశం, మాజీ ఎంపిటిసి అనంతరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, పాండు, నాగి రెడ్డి, నవీన్, బాలకృష్ణ, శివప్ప, బస్వప్ప, గురువయ్య, మల్లేష్, తిరుపతి రెడ్డి నర్సారెడ్డి, వెంకటేష్ శ్రీకాంత్ గౌడ్,కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09): ఏఐసీసీ జాతీయ అగ్రనేత సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలను ఎన్‌యుఎస్‌ఐ ఆధ్వర్యంలో నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ పాండు, సరికొండ జగన్,మల్లేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్,నవీన్‌కుమార్, రాజు, ప్రశాంత్, మహమూద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...సోనియాగాంధీ తెలంగాణ ప్రధాతని, తెలంగాణ ఇచ్చి ఆదర్శంగా నిలిచారన్నారు. పదవులకు ఆశపడకుండా ప్రజల కోరిక మేరకు అహర్నిషలు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ప్రత్యేక రాష్ట్రంతో తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రే వంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందని ఈసందర్భంగా తెలిపారు. నవీన్‌కుమార్, రాజు, ప్రశాంత్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలి : జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

## జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ




తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో కలెక్టర్, అధికారులు

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్9) : జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవంలో భాగంగా మంగళవారం తెలంగాణతల్లి విగ్రహాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలి విడత తెలంగాణ ఉద్యమంలో వివిధ వర్గాల ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల కూడా మమేకమయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉంటూ అధికారులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర



మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

ఫలాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు అమలో ఉన్నందున ఎన్నికల నియమావళికి లోబడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమరవీరుల కుటుంబాలు నీ దినేష్ చంద్ర, ఎన్నేళ్ల శేఖర్‌రెడ్డి, కాకికుమార్, సాంస్కృతి కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, డీపీవో సురేష్‌మోహన్, కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

- మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- సార్లరావులపల్లి సర్పంచ్‌గా విస్లావత్ శ్రీనునాయక్ ఏకగ్రీవ ఎన్నిక
- అభినంది సన్మానించి నాయకులు



ఏకగ్రీవంగా ఎన్నికైనా శ్రీనునాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09): కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి నాయక త్వంలో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా విస్లావత్ శ్రీనునాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం సార్లరావులపల్లిలో కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలతో ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారని, మండలంలో అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



సార్లరావులపల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనునాయక్

# నాగిల్లలో బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన యువకులు

- మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన 10మంది యువకులు
- సర్పంచ్ అభ్యర్థినీ స్వప్నగౌడ్, మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య, పార్టీ శ్రేణులతో కలిసి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన మాజీ సర్పంచ్, సింగిల్‌విండో డైరెక్టర్



బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నవారికి కాండువాలు కప్పి స్వాగతిస్తున్న మాజీ సర్పంచ్, సింగిల్‌విండో డైరెక్టర్



సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న సర్పంచ్ అభ్యర్థినీ స్వప్నగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, నాగిల్ల కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్‌ల సమక్షంలో 10మంది యువకులు, నాయకులు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి మాజీ సర్పంచ్, సింగిల్‌విండో డైరెక్టర్ కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా నరేందర్‌రెడ్డి, జక్పాల్‌రెడ్డిలు మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ సర్పంచ్‌గా పాలకూర్ల స్వప్నగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని నాగిల్లను సమగ్రాభివృద్ధి చేసుకుందామని కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల సహకారంతో సమస్యలు లేని గ్రామపంచాయతిగా నాగిల్లను తీర్చిదిద్దుకుందామని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినవారిలో పులికంటి నర్సింహ్మా, పులికంటి యాదయ్య, పులికంటి మహేష్, చాట్ల రాజు, పల్లేటి చంద్ర మహేష్, చాతట్ల సాయి, చాట్ల జయంత్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్‌నగర్ మాజీ సర్పంచ్ కూకుట్ల వెంకటమ్మజంగయ్య, ఆమనగల్లు మార్కెట్‌కమిటి డైరెక్టర్ ఉడుతల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలకూర్ల బాల్‌రాజ్‌గౌడ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఉడుతల నందీశ్వర్‌గౌడ్, దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షులు యాచారం సత్యనారాయణగౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాలకూర్ల కొండల్‌గౌడ్, నక్కెరి రాజు, చాట్ల శేఖర్, పాండు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలిండియా కాంగ్రెస్ కమిటి నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మాజీ సర్పంచ్‌లు, సింగిల్‌విండో, ఏఎంసి డైరెక్టర్లు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో కేక్‌ను కట్‌చేసి ప్రజలకు, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు.

# ప్రజలంతా స్వేచ్ఛగా ఓటుహక్కును నియోగించుకోవాలి

★కడ్తాల్ సి.ఐ గంగాధర్ ఆధ్వర్యంలో చల్లంపల్లి, సాలార్‌పూర్, వంపుగూడలలో పోలీసుల కవాతు



పోలీసు కవాతులో కడ్తాల్ సి.ఐ గంగాధర్, ఎస్.ఐలు, సిబ్బంది

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09): తెలంగాణ 2వ సాధారణ ఎన్నికలను కడ్తాల్ మండలంలో ప్రశాంతవాతావరణంలో నిర్వహించేలా పోలీసుశాఖ పకడ్బందీ ఏర్పాట్లుగావిస్తున్నట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఈనెల 14న జరుగనున్న సాధారణ ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా ఎలాంటి భయాందోళనకు గురికాకుండ నిర్భయంగా, శ్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు మండల పరిధిలోని చల్లంపల్లి, వంపుగూడ, సాలార్‌పూర్ గ్రామాలలో కడ్తాల్ ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, సిబ్బందితో కలిసి సి.ఐ గంగాధర్ పోలీసు కవాతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రధాన వీధులు గుండా కవాతు కొనసాగింది. ప్రజలకు జాగ్రత్తలు వివరించి సి.ఐ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎక్కడైనా అవాంఛణీయ ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా అనుమానిత వ్యక్తుల సంచారం గాని, ఎన్నికల నియమ నిబంధనావళికి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, డబ్బులు, మద్యం పంపిణీ చేస్తున్నట్లు గుర్తించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సి.ఐ కోరారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐలు వరప్రసాద్, చంద్రశేఖర్, పోలీసు కానిస్టేబుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సెమినార్ కు శంషాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సామ రవీందర్ రెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న జాతీయ సెమినార్కు శంషాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఆహ్వాన అందుకున్నారు. ఈ సెమినార్ లో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ,వారి వారి పరిశోధన పత్రాలను సమర్పించబోతున్నారు. ఈ సెమినార్లో జాతీయస్థాయిలో విజ్ఞానాన్ని, పరిశోధన అంశాలను పంచుకునే వేదికగా నిలుస్తుంది. అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సెమినార్ లో భారత ఆర్థిక వ్యవస్థను ప్రావితం చేసేటువంటి అంశాల పైన పరిశోధన పత్రాలు సమర్పించడం జరుగుతుంది. డాక్టర్ సామ రవీందర్ రెడ్డి కాలుష్యం వల్ల భారత ఆర్థిక వ్యవస్థలు ఏ అంశాలపై ప్రభావం పడుతుంది అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించబోతున్నాడు. ఈ నేపథ్యంలో రాజేంద్ర నగర్(శంషాబాద్)కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ... శంషాబాద్ డిగ్రీ కళాశాల అత్యుత్తమమైన బోధకులతో , ఉత్తమ బోధనతో నడుస్తుంది. అలాగే ఎక్కువమంది అధ్యాపకులు జవివిధ సబ్జెక్టుల్లో డాక్టరేట్ చేసిన వారే బోధిస్తున్నారు అని పేర్కొంది..జాతీయ సెమినార్కు వెళ్తున్న డాక్టర్ రవీందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు,మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

# నాడు సర్పంచ్.. నేడు వార్డు అభ్యర్థిగా పోటీ..

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : మండలంలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన చివిరాల పాండు 2019 లో జరిగిన స్థానిక ఎన్నికల్లో గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసి విజయం సాధించారు. నాటి నుండి 5 ఏళ్ల పాటు గ్రామానికి సర్పంచ్‌గా కొనసాగారు. ఈ సారి స్థానిక ఎన్నికల్లో వార్డు సభ్యునిగా పోటీ చేస్తున్నారు. ప్రజా సేవ కోసం వార్డు సభ్యునిగా పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



చివిరాల పాండు, తిప్పాయిగూడ గ్రామ వార్డు అభ్యర్థి

# జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సమీక్ష...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** జిల్లాలో జరగబోయే మొదటి దశ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లా పోలీసుల సన్నద్ధతను సమీక్షించి, మరింత బలోపేతం చేసేందుకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం వికారాబాద్ జిల్లాలోని అన్ని పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడానికి సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై ఎస్పీ వివరణాత్మక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో మరియు వాటి పరిసర ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా సిబ్బందిని మోహరించాల్సిన అవసరాన్ని ఆమె తెలిపారు. మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాల పంపిణీ వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, పర్యవేక్షించి, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహన తనిఖీలను, చెక్ పోస్టుల వద్ద తనిఖీలను మరియు సున్నిత ప్రాంతాలలో నిఘాను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. సోషల్




మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు సమాచారం (ఫేక్ న్యూస్) పట్ల అప్రమత్తంగా ఉండాలని మరియు దాని వ్యాప్తిని నిరోధించడానికి సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. పోలింగ్ రోజున, ఓటర్లు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేటప్పుడు ఎటువంటి అసౌకర్యాన్ని ఎదుర్కోకుండా భద్రతా సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (MCC) కఠినంగా అమలు చేయవలసిన ప్రాముఖ్యతను ఆమె తెలిపారు. తమ పాత్రలు మరియు బాధ్యతలపై సంపూర్ణ స్పష్టత ఉండేలా, ఎన్నికల విధుల్లోని సిబ్బందికి చేయదగినవి మరియు చేయకూడని వాటి గురించి పూర్తిగా వివరించాలని అధికారులందరికీ ఆదేశాలు జారీ చేశారు.' 'వికారాబాద్ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎటువంటి ఆటంకం లేకుండా జరిగేలా చూడటం మన ప్రాథమిక బాధ్యత. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు అత్యంత అంకితభావంతో, సామర్థ్యంతో మరియు ధైర్యంతో తమ విధులను నిర్వహించాలి," అని ఆమె పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ బి. రాములు నాయక్, డీసీఆర్బీ డీఎస్పీ జనయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ సరోజా, ఎస్.బీ.ఐ. డీవీపీ రాజు, జిల్లాలోని సబ్-డివిజనల్ డీఎస్పీలు మరియు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# కొండాపూర్ కొత్తపల్లి శారదను భారీ మెజార్టీతో గెలపిద్దాం

- ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం...
- గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం...




కొత్తపల్లి శారద అభ్యర్థి గుర్తు ఉంగరం



పెద్దేముల్ మండల కొండాపూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శారద

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 09):** పెద్దేముల్ మండల కొండాపూర్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొత్త పల్లి శారదకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని గ్రామ ప్రజలు కోరారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కొత్త పల్లి శారదతో పాటు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కార్యకర్తలతో కలసి గడప గడపన తిరుగుతు ,ఇంటింట ప్రచారం చేసి కొత్తపల్లి శారదకు ఓటు వేసి మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. కొత్త పల్లి శారదను గెలపిస్తే అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. గ్రామంలో అందరితో కలసి ఉండే వ్యక్తి అని,సమాజంలో అన్ని విషయాలు తెలియడంతో పాటు గ్రామంలో అందరితో కలసి మెలసి సన్నితంగా ఉండే వారన్నారు, ఆ లాంటి కుటుంబకు ఓటు వేసి గ్రామంను మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవచ్చని పలువురు తెలియచేశారు. గ్రామ అభివృద్ధికి



కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శారద



మైపాల్‌రెడి గ్రామ పెద్దలు

ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకోచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కొత్త పల్లి శారద తెలియచేశారు. గ్రామ ప్రజల సహకారం ఉంటే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో పాటు ప్రభుత్వం నుండి వచ్చె ప్రతి పథకాన్ని కొండాపూర్ గ్రామ ప్రజలకు అందేల చుస్తానని కొత్తపల్లి శారద ఓటర్లకు తెలియచేశారు. మీ ఒక్క ఓటు ఎంతో అమూల్యమైందని వృధా కాకుండా తమకు ఓటు వేసి భారీ ఎమెజార్టీతో గెలపించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల ఆశిష్యులు తప్పకుండా ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శారదతో పాటు పంచాయతి వార్డులను పెద్ద మెజార్టీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# గోట్లచెల్కతాండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం

**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** దోమ మండలపరిధిలోని గోట్లచెల్కతాండ గ్రామ పంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరినీ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గోట్లచెల్క పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి పాత్లావత్ కవిత భర్త చందర్ కి ఉప సర్పంచ్ గా అంగోత్ బిక్యా కి గ్రామ పెద్దలు యువకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఎన్నికలు అవసరం లేకుండా స్వచ్ఛందంగా సర్పంచ్ గా ఎంపిక చేయడంతో పాటు 8 మంది వార్డు సభ్యులను ఎన్నుకోకున్నారు. ఏకగ్రీవానికి సహకరించిన గోట్లచెల్కతాండ గ్రామపంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.



# జర్పుల రాందాస్‌ను భారీ మెజార్టీతో గెలపిద్దాం...

- కందనెల్లితండాను అభివృద్ధి చేసుకుందాం..



పెద్దేముల్ మండల కందనెల్లితండాలో కాంగ్రెస్ నాయకులు ప్రచార దృశ్యం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 09):** పెద్దేముల్ మండల కందనెల్లితండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జర్పుల రాందాస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కందనెల్లితండా గ్రామ పెద్దలు తెలియచేశారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లితండాలో కాంగ్రెస్ నాయకులు,మహిళలు, యువకులు, కార్యకర్తలతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కందనెల్లితండా జర్పుల రాందాస్‌ను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు తండాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చేసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి జర్పుల రాందాస్‌తో పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. అధికార ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో తండాల రూపు రేఖలు మార్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జర్పుల రాందాస్

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

- కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- ఉమ్మెంతాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జానకి సుభాష్



ఉమ్మెంతాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జానకి సుభాష్

**పూడూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జానకి సుభాష్ గ్రామ ప్రజలను కోరారు. మంగళవారం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్పంచ్‌అభ్యర్థిగా తమను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రాంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. తమకు ఒక్క అవకాశం కల్పించాలని ఓటర్లన కోరారు. త్రాగు నీరు, వీధి ద్వీపాలు గ్రామంలో మౌళిక వసతులు కల్పిస్తానని హామి ఇచ్చారు. గ్రామంలో సమస్యలు తలెత్తకుండా మండలంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. నిరంతరం గ్రామ ప్రజలందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# శబరిమలై బయలుదేరిన అయ్యప్పలు

మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9): 41 రోజులు పవిత్ర అయ్యప్ప స్వామి దీక్షను నిర్వహించిన అయ్యప్పస్వాములు మణికొండ మున్సిపల్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలై యాత్రకు బయలు దేరారు. ఈ సందర్భంగా ఇరుముడి కట్టుకున్న నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు తో పాటు ఇంకా కొంతమంది స్వాములు శబరిమలై బయలు దేరారు. అనంతరం రామక్రిష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ రవి, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ కుమార్, నాయకులు గంగాధర్, తిరుపతి పాల్గొన్నారు.



# చంద్రాయన్‌పల్లి జి.పిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి చూపుతాం

▸▸ ప్రజలంతా ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటేసి సర్పంచ్‌గా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతా ▸▸ చంద్రాయన్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్‌మద్దతు సర్పంచ్‌అభ్యర్థినీ ఆమనగంటి రాధ రమేష్‌రెడ్డి



గ్రామస్థులతో సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ సర్పంచ్ మద్దతుదారులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09):ప్రజలంతా తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే చంద్రాయన్‌పల్లి గ్రామ పంచాయతిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిచూపుతామని కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ ఆమనగంటి రాధ రమేష్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి కలకొండ నుండి ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటైన చంద్రాయన్‌పల్లిని పట్టించుకునేవారు కరువై ప్రజలు నేటికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రధానంగా చంద్రాయన్‌పల్లి నుండి వితాయిపల్లి, చంద్రాయన్‌పల్లి నుండి సంద్రాల్లగడ్డతాండ జి.పి పరిధిలోని రెడ్డిపురం, తోడులుగుండుతాండ, మద్రిబండ తాండాలతో పాటు చంద్రాయన్‌పల్లి నుండి నల్లవారిపల్లి గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా సరైన రోడ్డు వసతిలేక రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మారుమూల గ్రామాలు, తాండాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరుచేస్తున్నదని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చంద్రాయన్‌పల్లి సమీప గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించడానికి, గ్రామపంచాయతి పరిధిలో ప్రజలకు అవసరమైన సిసి రోడ్లు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. ఈ మేరకు చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతిలో మంగళవారం వార్డుసభ్యుల అభ్యర్థులు జయలక్ష్మియాదయ్య, అవ్వారి జ్యోతి పాండు, ఎలుగుల శేఖర్,గడుసు తానయ్య, గడిగె సాలమ్మయాదయ్య, అల్లె శ్రీను, బైకని శేఖర్, మెండె సురేష్, గడుసు అరుణ దాసు, ఎల్సని యాదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో కలిసి సర్పంచ్ అభ్యర్థినీ రాధరమేష్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని కాలనీలలో కలియతిరుగుతూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకొని ఈనెల 17న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్‌గా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని రాధరమేష్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, కసిరెడ్డి నర్సిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,కసిరెడ్డి యాదిరెడ్డి , ముత్తయ్య, పడాల బాల్‌రాం, బైకని బద్రి, కసిరెడ్డి కొండల్‌రెడ్డి, జగ్గారెడ్డి, దోనాల రజీనికాంత్‌రెడ్డి మెండె రాజు, గడిగె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధి గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ

# ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవం..




మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9): ప్రపంచ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా మంగళవారం ది సిటిజన్స్ కౌన్సిల్ ఆద్వర్యంలో అవినీతికి వ్యతిరేఖంగా, న్యాయపరమైన సమాజాన్ని నిర్మించడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీతారాం దూళిపాళ మాట్లాడుతూ అవినీతికి పాటు పడుతున్న అధికార, అనధికారుల భరతం పడుతామని, అధికారులత ఒత్తిడితో కాని, రాజకీయ నాయకుల వత్తిడితోకాని ఎవరైనా అవినీతికి పాల్పడితే సంబందిత అధికారులతో ముందుకు వెల్లి అవినీతిని అంతమెందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, మోహమ్మద్ ఆరిఫ్, అందె లక్ష్మణ్‌రావు, దిలిప్‌కక్కడ్, రామ్‌సుబ్బారెడ్డి, శ్రీధర్, సుమనళిని, కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, దేవిప్రియ, ఉదయ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శబరిమలకి స్వాములు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9): మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్ స్వామి, తిరుమల్ రెడ్డి(18వ పడి), పి. సునీల్, సురేందర్, సంఘం ప్రశాంత్, ఆదర్శ్, సారియా, రేవంత్‌యాదవ్, నితిష్‌యాదవ్, మనోజ్, నిఖిల్ రాజ్‌లు అకుంఠిత దీక్షతో మండల రోజులు పూజలు నిర్వహించి మణికొండ ఆంజనేయ స్వామి ఆలయంలో శరణ గోశలతో కూడిన ఇరుముడి దారణ గావించి ల్యాంకో హిల్స్ రహదారిలో గల హనుమంతుని ఆలయంలో సామూహిక బిక్ష చేసి శబరిమలకి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సీతారాం దూళిపాళ, కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందెలక్ష్మణ్‌రావు, సుమనళిని, భరత్‌రెడ్డిలు కలిసి విడ్కోలు పలికారు.

## దిల్వార్‌గూడ సర్పంచ్‌గా మంజుల చత్రునాయక్ ఏకగ్రీవం



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (డిసెంబరు 9): మహేశ్వరం మండల దిల్వార్ గూడ గ్రామ సర్పంచ్‌గా సభావత్ మంజుల ఛత్రు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళ వారం దిల్వార్ గూడ గ్రామ పంచాయితీకి ఒకే ఒక్క నామినేషన్ రావ డంతో ఆగ్రామ పంచా యితిని ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు అధికారులు తెలి పారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్0 9) : మండలంలోని రాంనుంతల గ్రామానికి చెందిన జల్లల కొండల్ గత నెల 18న పట్టణ సమీపంలోని ముర్తుజపల్లి గేటు ఆవరణలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు పేద కుటుంబానికి చెందిన కొండలు కు అదే గ్రామానికి చెందిన శ్రీ వీరభద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 50,000/- వేలను ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి, శేఖర్, రామకృష్ణ, శేఖర్,గిరి, సత్యనారాయణ, వెంకటేశ్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి : సీఐ జానకిరామ్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సిఐ జానకిరామ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆకుతోటపల్లి, శెట్టిపల్లి, సింగంపల్లి, పోలేపల్లి, మాలేపల్లి గ్రామాలలో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిఘాపించామని, మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీలలో రెండో దఫా పంచాయతీ ఎన్నికలు ఈ నెల 14న జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నాయకులు, ప్రజలు కృషి చేయాలన్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఎవరైనా ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన, సమస్యలు సృష్టించిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేష్, సీతారాం రెడ్డి, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొందుర్గు మండలంలో ముగిసిన ప్రచార పర్వం

కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9): స్థానిక ఎన్నికల్లో భాగంగా మొదటి విడితలో నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి మంగళవారం కొందుర్గు మండలంలో ప్రచార పర్వం ముగిసింది. మండలంలో అన్ని గ్రామాల్లో చివరి రోజైన మంగళవారం సాయంత్రం వరకు ప్రచారాలను నిర్వహించారు. ప్రచార పర్వం ముగియడంతో, గురువారం ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొందుర్గు మండలంలో 19 మంది సర్పంచ్‌లకు గాను 70 మంది, 156 వార్డులకు సంబంధించి 423 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎంపిడివో అనురాధ తెలిపారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితీలకు గాను పాత ఆగిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, చెర్కుపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్‌కు, వార్డు సభ్యులకు ఒక్కో నామినేషన్లు దాఖలు కావడంతో, ఆ మూడు గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయి. మండల పరిధిలోని ఆగిర్యాలలో మొత్తం ఓటర్లు 1109 మంది ఉండగా, వారిలో పురుషులు 541 మంది, స్త్రీలు 568 మంది ఉన్నారు. అయోధ్యాపూర్ తాండాలో మొత్తం ఓటర్లు 585 మంది ఉండగా, వారిలో పురుషులు 289 మంది, స్త్రీలు 296 మంది ఉన్నారు. భైరంపల్లిలో మొత్తం ఓటర్లు 699 మంది ఉండగా, వారిలో పురుషులు 352 మంది, స్త్రీలు 347 మంది ఉన్నారు. చెర్కుపల్లిలో మొత్తం ఓటర్లు 508 మంది ఉండగా, వారిలో పురుషులు 243 మంది, స్త్రీలు 265 మంది ఉన్నారు. చిన్న ఎల్కిచర్లలో మొత్తం ఓటర్లు 695 మంది ఉండగా, వారిలో పురుషులు 331 మంది, స్త్రీలు 364 మంది ఉన్నారు. గంగన్నగూడలో మొత్తం ఓటర్లు 926 మంది ఉండగా, వారిలో పురుషులు 470 మంది, స్త్రీలు 456 మంది ఉన్నారు. కొందుర్గులో మొత్తం ఓటర్లు 5650మంది ఉండగా, వారిలో పురుషులు 2777 మంది, స్త్రీలు 2873 మంది ఉన్నారు. లాలాపేట్‌లో మొత్తం ఓటర్లు 671 మంది ఉండగా, వారిలో పురుషులు 324 మంది, స్త్రీలు 347 మంది ఉన్నారు. లక్ష్మీదేవునిపల్లిలో మొత్తం ఓటర్లు 298 మంది ఉండగా, వారిలో పురుషులు 150 మంది, స్త్రీలు 148 మంది ఉన్నారు. మహాదేవ్‌పూర్‌లో మొత్తం ఓటర్లు 607 మంది ఉండగా, వారిలో పురుషులు 305 మంది, స్త్రీలు 302 మంది ఉన్నారు. ముట్పూర్‌లో మొత్తం ఓటర్లు 1427 మంది ఉండగా, వారిలో పురుషులు 727 మంది, స్త్రీలు 700 మంది ఉన్నారు. పర్వతాపూర్‌లో మొత్తం ఓటర్లు 927 మంది ఉండగా, వారిలో పురుషులు 463 మంది, స్త్రీలు 464 మంది ఉన్నారు. పాత ఆగిర్యాలలో మొత్తం ఓటర్లు 610 మంది ఉండగా, వారిలో పురుషులు 313 మంది, స్త్రీలు 297 మంది ఉన్నారు. పులుసుమామిడిలో మొత్తం ఓటర్లు 745 మంది ఉండగా, వారిలో పురుషులు 357 మంది, స్త్రీలు 388 మంది ఉన్నారు. రేగడిచిల్కమర్రిలో మొత్తం ఓటర్లు 1109 మంది ఉండగా, వారిలో పురుషులు 541 మంది, స్త్రీలు 568 మంది ఉన్నారు. శ్రీరంగాపూర్‌లో మొత్తం ఓటర్లు 882 మంది ఉండగా, వారిలో పురుషులు 442 మంది, స్త్రీలు 440 మంది ఉన్నారు. టేకుపల్లిలో మొత్తం ఓటర్లు 984 మంది ఉండగా, వారిలో పురుషులు 506 మంది, స్త్రీలు 478 మంది ఉన్నారు. తంగళ్లపల్లిలో మొత్తం ఓటర్లు 1743మంది ఉండగా, వారిలో పురుషులు 855 మంది, స్త్రీలు 888 మంది ఉన్నారు. ఉమ్మెంత్యాలలో మొత్తం ఓటర్లు 875 మంది ఉండగా, వారిలో పురుషులు 424 మంది, స్త్రీలు 451 మంది ఉన్నారు. ఉత్తరాస్‌పల్లిలో మొత్తం ఓటర్లు 1023 మంది ఉండగా, వారిలో పురుషులు 524 మంది, స్త్రీలు 499 మంది ఉన్నారు. వెంకిర్యాలలో మొత్తం ఓటర్లు 622 మంది ఉండగా, వారిలో పురుషులు 301 మంది, స్త్రీలు 321 మంది ఉన్నారు. విశ్వనాథ్‌పూర్‌లో మొత్తం ఓటర్లు 920 మంది ఉండగా, వారిలో పురుషులు 413 మంది, స్త్రీలు 507 మంది ఉన్నారు. మండలంలో మొత్తం 23659 మంది ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 11680 మంది, స్త్రీలు 11979 మంది ఉన్నారు.

# రాళ్లు కటింగ్ చేసే బ్లేడ్ తగిలి యువకుడికి తీవ్ర గాయాలు





**కీసర,మేజర్ న్యూస్:**
కీసర మండలంలోని నర్సంపల్లి గ్రామానికీ చెందిన షేక్ మౌలానా.26 సం అనే యువకుడు రాళ్ళు కొడుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజు లాగే మంగళవారం కూడా మిషన్‌తో నర్సంపల్లి గ్రామంలో రాళ్ళు కటింగ్ చేస్తున్నాడు. ఆ సమయంలో రంపపు బ్లేడ్ ఊడి వేగంగా తిరుగుతూ వచ్చి తల ముందు భాగంలో బలంగా గుచ్చుకోవడంతో తీవ్ర రక్త స్రావం జరిగింది . గమనించిన తోటి కార్మికులు వైద్య నిమిత్తం 108కి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న వారు బ్లేడ్ బయటకి తీస్తే ప్రమాదం అని గ్రహించిన 108 ఈ.ఏం.టి చిత్రం రవి (ఈ.ఆర్.సీ.పి) డాక్టర్ సహాయంతో అంబులెన్స్ లోనే అత్యవసర ట్రీట్మెంట్ చేశారు. గాయాలపాలైన వ్యక్తికి గ్లూకోస్ ద్రవాలు ఎక్కిస్తూ బ్లీడింగ్ కాకుండా స్టెరైల్ ప్యాడ్స్ కట్టి,

- **నర్సంపల్లిలో ఘటన, స్థానికుల సమాచారంతో సకాలంలో సంఘటన స్థలానికి చేరుకున్న కీసర 108 సిబ్బంది**
- **అంబులెన్స్‌లోనే అత్యవసర ట్రీట్మెంట్ ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది ఈ.ఏం.టి చిత్రం రవి**

ఆక్సిజన్ సరఫరా చేస్తూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేకుండా అంబులెన్స్‌లో చికిత్స అందించడంతో ప్రాణం ప్రాయం తప్పింది. తదనంతరం అతడిని తదుపరి వైద్యం నిమిత్తం గాంధి దవాఖానకి తరలించగా వైద్యులు పరిశీలించి ప్రాథమిక వైద్యం చేయడం ద్వారా ప్రాణాలకు ఎం ప్రమాదం లేదని తెలిపారు. ఈమేరకు మౌలానా కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బోయిని మంజుల బిచ్చప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేసి ...

# భారీ మెజార్టీతో గెలపిద్దాం...



పెద్దేముల్ మండల గోపాల్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- ఎమ్మెల్యే సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకోత్తాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిచ్చప్ప



బోయిని బిచ్చప్ప సీనియర్ నాయకుడు



బోయిని మంజుల బిచ్చప్ప సర్పంచ్ అభ్యర్థి




బోయిని మంజుల గుర్తు ఉంగరం



బోయిని మహేష్‌కుమార్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 09):**
తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకోవడంతో పాటు పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందా మని గోపాల్‌పూర్ గ్రామ సీనియర్ నాయకుడు బోయిని బిచ్చప్ప అన్నారు. మంగళవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్పతో పాటు కాంగ్రెస్ నాయ కులు ఇంటింట ప్రచారం నిర్వహించి బోయిని మం జుల బిచ్చప్పకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపిం చాలని కోరారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్ నాయక త్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవా లన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు గోపాల్‌పూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామ ప్రజల సహకారం ఉంటే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో పాటు ప్రభుత్వం నుండి వచ్చె ప్రతి పథకాన్ని గోపాల్‌పూర్ గ్రామ ప్రజలకు అందేల చుస్తానని బిచ్చప్ప ఓటర్లకు తెలియచేశారు. మీ ఒక్క ఓటు ఎంతో అమూల్య మైందని వృధా కాకుండా తమకు ఓటు వేసి భారీ ఎమెజార్టీతో గెలపించాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు.

సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్ప పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. గోపాల్‌పూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగన్‌పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం



**దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** దోమ మండలపరిధిలోని లింగన్ పల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఖరారైంది. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరినీ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లింగన్ పల్లి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి ఎర్రోళ్ల గోపాల్ మరియు ఉప సర్పంచ్‌గా ఎండి ఉషన్‌కి గ్రామ పెద్దలు యువకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఎన్నికలు అవసరం లేకుండా స్వచ్ఛందంగా సర్పంచ్‌గా ఎంపిక చేయడంతో పాటు 8 మంది వార్డు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఏకగ్రీవానికి సహకరించిన లింగన్ పల్లి గ్రామపంచాయతీ ప్రజలకు పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- సిద్దులూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎర్ర అశోక్



ఇంటింటికి ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి ఎర్ర అశోక్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** సిద్దులూర్ గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తమను ఆశీర్వదించి గెలిపించాలని సిద్దులూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎర్ర అశోఒక్ కోరారు. మంగళవారం సిద్దులూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిద్దులూర్ గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పుడు తనకు గ్రామానికి సేవ చేసే అవకాశం వచ్చిందని తమకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు గ్రామానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

కొటాలగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్వేత వేమారెడ్డి



ఇంటింటికి ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థిని శ్వేత వేమారెడ్డి

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):**
కొటాలగూడ గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తమను ఆశీర్వదించి గెలిపించాలని కొటాలగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్వేత వేమారెడ్డి కోరారు. మంగళవారం కొటాలగూడ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొటాలగూడ గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పుడు తనకు గ్రామానికి సేవ చేసే అవకాశం వచ్చిందని తమకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు తమకు అవకాశం ఇచ్చి గ్రామానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# నా అనుమతి లేకుండా నామినేషన్ విత్ డ్రా చేశారు...




### జిల్లా కలెక్టర్‌కు ఆత్మూర్ సర్పంచ్ అభ్యర్థి బేగారి ఫిర్యాదు

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబరు 09):** నా అనుమతి లేకుండానే నా నామినేషన్ ను విత్ డ్రా చేశారని ఆరోపిస్తూ వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం ఆత్మూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బేగరి రాజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.నేను లేకుండా మా అన్న బేగారి యాదప్పను తీసుకువెల్లి విత్ డ్రా చేశారని సర్పంచ్ అభ్యర్థి బేగరి రాజు తెలిపారు వివరాలలోకి వెళితే... వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం ఆత్మూర్ గ్రామపంచాయతీకి ఈనెల 11న జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా 7 గురు వ్యక్తులు నామినేషన్ వేశారు. అయితే గ్రామస్థులు అందరు కలిసి పంచాయతీకి ఎన్నికలు లేకుండా ఏకగ్రీవం చేయాలని భావించారు.సర్పంచ్ పదవికి నామినేషన్లు వేసిన 6గురు వ్యక్తులు నామినేషన్ విత్ డ్రా రోజు వారి నామినేషన్లను విత్ డ్రా చేసుకున్నారు. దీంతో ఆత్మూర్ గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు. అయితే అనుకోని విధంగా రెండు రోజుల్లో ఎన్నికలు అనగా మంగళవారం రోజు ఒక అభ్యర్థి బ్యాగరి రాజు తాను తన నామినేషన్ విత్ డ్రా చేసుకోలేదని, తనకు తెలియకుండానే తన అన్నద్వారా నామినేషన్ విత్ డ్రా చేయించారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఆత్మూర్ గ్రామంలో ఈవిషయంచర్చనీయాంశంగా మారింది. జిల్లా కలెక్టరేట్ లో ఈవిషయం ఆయన ఒక చానల్లో మాట్లాడడంతో విషయం బయటపడింది. బ్యాగరి రాజును సంప్రదించేందుకు ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.



## ఎన్నికల బందోబస్తు విధులలో
# సిబ్బంది అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలి...

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** ఎన్నికల బందోబస్తు విధులలో సిబ్బంది అప్రమత్తంగా, క్రమ శిక్షణతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.డిసెంబర్ 11, 2025 న జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా ఆమె మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్నికల విధులలో పాల్గొనబోయే ఏఆర్ సిబ్బందికి, హెూం గార్డ్స్ సిబ్బంది సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు.సిబ్బంది విధి నిర్వహణలో ప్రదర్శించాల్సిన అత్యంత ముఖ్యమైన అంశాలను ఆమె ప్రస్తావించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ గారు సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా లేదా క్రమశిక్షణారాహిత్యాన్ని ప్రదర్శించినా దానిని అత్యంత తీవ్రమైన చర్యగా పరిగణించడం జరుగుతుందని, వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఆర్ఐ డేవిడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో అవినీతి చేప

- రేషన్ డీలర్ వద్ద కేసు మాఫీ చేస్తానని రూ.20 వేల లంచం
- అడ్డంగా దొరికిన ఇన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహాసిల్దార్ రవీంద్ర నాయక్



**షాద్ నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** రేషన్ డీలర్ వద్ద లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటి తహసిల్దార్ అడ్డంగా దొరికిపోయిన సంఘటన షాద్ నగర్ పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఫరూక్ నగర్ మండలంలోని అన్నారం గ్రామ రేషన్ డీలర్ యాదగిరి గత నెల 30న స్టాక్ పాయింట్ నుండి చౌక ధర బియ్యాన్ని గ్రామంలో పంపిణీకి డంప్ చేసుకున్నాడు. అదే రోజు గ్రామం లోని రేషన్ షాప్ ను రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రవీంద్ర నాయక్ తనిఖీ చేశారు. అయితే ఉండాల్సిన స్టాక్ కంటే రెండు క్వింటాల బియ్యం తక్కువగా ఉండటంతో కేసు నమోదు చేశారు. ఈ విషయంలో జాయింట్ కలెక్టర్ ముందు హాజరైన యాదగిరి స్టాక్ పాయింట్ నుండే 50 కిలోల బస్తాల్లో రెండు మూడు కిలోల బియ్యం తక్కువగా వస్తుందని తన సంజాయిషీ ఇచ్చాడు. విచారణ చేసిన అధికారి రేషన్ డీలర్ కు జరిమానా విధించాడు. ఇదిలా ఉండగా సివిల్ సప్లై శాఖ డిటి రవీంద్ర నాయక్ రేషన్ డీలర్ యాదగిరిని సంప్రదించి జరిమానాతో పాటుగా తనకు 20వేల లంచం ఇవ్వాల్సిందేనని లేదంటే షాపును సీజ్ చేస్తానని బెదిరించాడు. దీంతో ఏమి తోచని సదరు రేషన్ డీలర్ అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. పథకం ప్రకారం షాద్ నగర్ పట్టణ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఓ పాన్ షాప్ వద్ద బాధితుడి నుండి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ దొరికిపోయిన సివిల్ సప్లై శాఖ డిప్యూటీ తాసిల్దార్ ను అదుపు లోనికి తీసుకున్న ఏసీబీ అధికారులు అతని నుండి రూ. 20 వేలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అధికారులు ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, వాట్సప్ ద్వారా కూడా 9440446106 నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మాధవరం.. మాటలు జాగ్రత్త, నోరు అదుపులో పెట్టుకో...

### తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి



**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్9) :** అక్రమ ఆస్తులతో ఒల్లు కొవ్వెక్కి మాట్లాడుతున్న మాధవరం కృష్ణారావు మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని తెలంగా ణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాడి పాండురంగారెడ్డి అన్నారు. తెలంగాణకు అడుగడుగునా అడ్డుకున్న వాళ్లు నేడు తెలంగాణ నాయకురాలిని నిందించేందం టూ మండి పడ్డారు. కుక్కకున్న విశ్వాసంలో పదో వంతు లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధించి తెచ్చుకున్న తెలంగాణలో గుంట నక్కల్లా చేరి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ, పేదల భూములను చెరువులను కొల్లగొట్టింది మీ బీటీ బ్యాచ్ కాద అని పేర్కొన్నారు. మాధవరం నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు.

# గుర్తు వచ్చింది.. పోటీనే మిగిలింది

- మూడో విడత ఎన్నికలకు గుర్తుల కేటాయింపు
- తమకు కేటాయించిన గుర్తులతో ప్రచారం జోరు
- **73** మంది సర్పంచ్ అభ్యర్థుల పోటీ
- **205** వార్డులకు పోటీ • **11** వార్డులు ఏకగ్రీవం




**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) :**
మండలంలో మూడో విడత నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు గుర్తుల కేటాయింపు జరిగింది. ఇక అభ్యర్థుల పోటీయే మిగిలింది. మంగళవారం నామినేషన్ కేంద్రాల వద్ద పోటీ చేసే అభ్యర్థుల జాబితా గుర్తులు గోడలకు అతికించగానే అభ్యర్థులు తమ సెల్ ఫోన్లలో తమ గుర్తులను బంధించుకున్నారు. మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలు ఉండగా కొర్రవాని తండా గ్రామం ఒక్కటే ఏకగ్రీవం అయ్యింది. మిగతా 22 గ్రామపంచాయతీలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. 22 గ్రామపంచాయతీ పరిధిలో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల జాబితాను ఎన్నికల నిర్వహణ అధికారులు ఆయా కేంద్రాల వద్ద గుర్తులను అతికించారు. గర్తులను చూసుకున్న అభ్యర్థులు, ఆ గుర్తుల ద్వారా ఓటర్లను ఏ విధంగా ఆకర్షించాలో అనే వ్యూహాలను వేసుకున్నారు. అభ్యర్థులు వెంటనే ప్రచారాన్ని వేగవంతం చేసేందుకు తమతమ గ్రామాలకు చేరుకున్నారు.

**★ 22 గ్రామాల్లో 73 మంది పోటీ..**

మండలంలోని 22 గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను మంగళవారం అధికారులు ప్రకటించారు. మండలంలో మొత్తం 23 గ్రామపంచాయతీలు, 216 వార్డులు ఉండగా కొర్రవాని తండా సర్పంచ్‌తో పాటు, 11 వార్డులు ఏకగ్రీవం ఏకగ్రీవం అయ్యాయి. కొర్రవాని తండాలో 8 వార్డులు, బోడకొండలో ఒక వార్డు, ఖాగజ్‌ఘట్ గ్రామంలో రెండు వార్డులు ఏకగ్రీవం అయ్యాయని, 22 గ్రామపంచాయతీలకు 73 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎంపీడీవో బాలశంకర్ తెలిపారు.

## కూలర్ షాప్‌లో అగ్ని ప్రమాదం ఒక్కరికి గాయాలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) :** పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్‌టిపిసీ చౌరస్తా సమీపంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో కూలర్ షాప్ దగ్ధమైంది. ఈ ఘటనలో ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లీలా కూలర్ షాపులో మద్యాహ్నం వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ నుంచి లీకేజీ రావడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. అక్కడే ఉన్న రాజేష్ అనే వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది అక్కడకి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

# మేడ్చల్ విద్యార్థులకు కలెక్టర్ మను చౌదరి పిలుపు

# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు పెద్ద ఎత్తున హాజరు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్,09):**
తెలంగాణలో ఆవిష్కరణ, పరిశోధన, సాంకేతికతలకు వేదికగా నిలిచే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ప్రపంచ దేశాల నిపుణులు, పండితులు పాల్గొనే ఈ సమ్మిట్‌లో చర్చావేదికలు, అనుభవ పాఠశాలలు, పరిశ్రామిక-సాంకేతిక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర విజన్-2047 సాధనలో యువత పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు.

నేటి నుండి 13 వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్లీనరీ సమావేశాలు జరుగనున్నాయని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు, ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో సమ్మిట్ మరింత ప్రయోజనం చేకూరుస్తుందని సూచించారు.

జిల్లా విద్యార్థుల పాల్గొనడంపై కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ,..."సమ్మిట్ యువతకు కొత్త దిశ, కొత్త అవగాహన ఇస్తుంది. మేడ్చల్ విద్యార్థులు భారీగా పాల్గొనడం హర్షణీయం" అని అన్నారు. నేడు, ఘట్కేసర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల నుండి 966 మంది విద్యార్థులు హాజరవుతున్నారని కలెక్టర్ తెలిపారు.

డిసెంబర్ 13న, ఘట్కేసర్ వెంకటాపూర్ అనురాగ్ విశ్వవిద్యాలయం (వ్యవసాయ విభాగం) నుండి 200 మంది, దూలపల్లి మల్లారెడ్డి విశ్వవిద్యాలయం నుండి మరో 200 మంది విద్యార్థులు ప్లీనరీ సమావేశాలకు హాజరు కానున్నారని వివరించారు. సమ్మిట్ రాష్ట్రాభివృద్ధికి కొత్త దిశను చూపనుందని, యువతలో సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవస్థాపకతకు ఇది ముఖ్య వేదికగా నిలుస్తుందని కలెక్టర్ మను చౌదరి




తెలిపారు. మేడ్చల్ విద్యార్థుల భారీ హాజరు సమ్మిట్‌కు మరింత చైతన్యం, ఉత్సాహాన్ని తెస్తోందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# పటోళ్ల విజయకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

● తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేద్దాం... ● జనగాం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం




కత్తెర గుర్తు స్టిక్కర్



పెద్దేముల్ మండల జనగాం గ్రామంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శారద



జనగాం సర్పంచ్ అభ్యర్థి పటోళ్ల విజయకుమార్



కత్తెర గుర్తుకు ఓటు వేయాలని చెబుతున్న ఓటర్లు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 09)ః**
పెద్దేముల్ మండల జనగాం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పటోళ్ల విజయకుమార్ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలు కోరారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పటోళ్ల విజయకుమార్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కార్యకర్తలతో కలసి గడప గడపన తిరుగుతు ,ఇంటింట ప్రచారం చేసి పటోళ్ల విజయకుమార్‌కు ఓటు వేసి మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. పటోళ్ల విజయకుమార్‌కు గెలపిస్తే అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. గ్రామంలో అందరితో కలసి ఉండే వ్యక్తి అని,సమాజంలో అన్ని విషయాలు తెలియడంతో పాటు గ్రామంలో అందరితో కలసి మెలసి సన్నితంగా ఉండే వారన్నారు, ఆ లాంటి కుటుంబకు ఓటు వేసి గ్రామంను మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవచ్చని పలువురు తెలియచేశారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకోచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని పటోళ్ల విజయకుమార్ తెలియచేశారు. గ్రామ ప్రజల సహకారం ఉంటే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో పాటు ప్రభుత్వం నుండి వచ్చె ప్రతి పథకాన్ని జనగాం గ్రామ ప్రజలకు అందేల చుస్తానని పటోళ్ల విజయకుమార్ ఓటర్లకు తెలియచేశారు. మీ ఒక్క ఓటు ఎంతో అమూల్యమైందని వృధా కాకుండా తమకు ఓటు వేసి భారీ ఎమెజార్టీతో గెలపించాలని కోరారు.

గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల ఆశిష్యులు తప్పకుండా ఉండాలన్నారు.ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చున్నారు.

సర్పంచ్ అభ్యర్థి పటోళ్ల విజయకుమార్‌తో పాటు పంచాయతి వార్డులను పెద్ద మెజార్టీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## అలియాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్09):**
తెలంగాణా రాష్ట ప్రదాత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు మంగళవారం అలియాబాద్ మున్సిపాలిటీ మజీద్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో AMC చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్,A బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి,AMC డైరెక్టర్ తుంకి భిక్షపతి,సినియర్ కాంగ్రెస్ నాయకులు తుంకి మల్లేష్,మాజీ సర్పంచ్ లు ఏళ్ల మల్లేష్ ,కంఠం కృష్ణ రెడ్డి ,అబ్బగౌని భాస్కర్ గౌడ్,కోడూరి నర్మద,భూమి రెడ్డి నవీన్ రెడ్డి,గిర్మాపూర్ నర్సింగ రావు గౌడ్,అబ్బాగౌని జగదీశ్వర్ గౌడ్,ఊరడి వెంకటేష్, చిలుగురి మల్లేష్, చట్లపల్లి నర్సింగ్, జమాల్ పూర్ బాన్సిలల్,సిరిసడుల శంకర్, ముద్దం వీర రెడ్డి,కుడుముల వెంకటేష్,నాటకారి వెంకటయ్య, అబ్బగౌని నారాయణ స్వామి,నీరుడి బాలేశ్,అబ్బగౌని వినోద్,గాదె యాదగిరి, తలారి సాయిబాబు, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ మేడ్చల్ జిల్లా వైస్ చైర్మన్‌గా ధరావత్ వెంకటేష్ నాయక్



**ఘట్ కేసర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):**
నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ మేడ్చల్ జిల్లా వైస్ చైర్మన్‌గా చౌదరి గూడకు చెందిన ధరావత్ వెంకటేష్ నాయక్‌ను నియమించారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు డా. మహతాబ్‌రే నియామక ఉత్తర్వును జారీ చేసి వెంకటేష్ నాయక్‌కు అందజేశారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తనను నియమించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా చైర్మన్‌లకు వెంకటేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియాగాంధీ పాత్ర మరువలేనిది

● ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్ ● కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ● మూడు చింతల పల్లిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (డిసెంబర్09):**
తెలంగాణ ప్రజలు సోనియాగాంధీకి రుణపడి ఉంటారని ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలను మూడు చింతలపల్లి మండల కేంద్రం వీరారెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏండ్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కలలను సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, నాయకులు కొల అంజయ్య, గుర్రం బస్వ రెడ్డి,పట్టా బాల్ నరసింహ, మర్యాల వీరేశం గుప్తా, కటికల వైద్యనాథ్, మడమైన సత్యనారాయణ, కటికల గోపి, రాజేంద్రప్రసాద్ గౌడ్, తూము వేణుగోపాల్, వంగ శ్రీనివాస్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,అఖిల్ రెడ్డి, మహేష్, ఉద్దె మర్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక ప్రక్క మట్టికుప్ప మరో ప్రక్క గొయ్యి ప్రమాదకరంగా ప్రయాణం నిద్రమత్తులో బండ్లగూడ జాగీర్ సర్కిల్ యంత్రాంగం

గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) ఒక ప్రక్క మట్టి కుప్ప మరో పక్క పెద్ద గొయ్యి ప్రయాణం ఎలా సాగించాలి అని అధికారుల ప్రవేశిస్తున్న వాహనదారులు?. బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్ ఎర్రకుంట కట్ట పై అభివృద్ధి పనుల కొరకు జిహెచ్ఎంసి సిబ్బంది మట్టి కుప్పలను పోసి వదిలేశారు. ఆ మట్టి కుప్పలు కారణంగా ప్రతినిత్యం వాహనదారులు ప్రయాణాలు సాగించలేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఏమాత్రం ఆడమర్చిన వాహనాలు గుంతలోపడే అవకాశం ఉండడం వలన అధికారులు స్పందించి మట్టి కుప్పలను తొలగించాలని కోరుతున్నారు. ప్రధాన రోడ్డు మార్గం కావడంతో వాహనాల రద్దీ కూడా ఈ కట్ట పైన ఎక్కువగా ఉంటుందని స్థానికులు తెలిపారు. అధికార యంత్రాంగం ఇంత నిర్లక్ష్యంగా ఉండడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి హైదర్ షాకోట్ ఎర్ర కుంట కట్టపై మట్టి కుప్పలను తొలగించాలన్నారు.



# ఓటరు జాబితాల సవరణపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

▶▶ అవురుపల్లి, కలకొండ గ్రామపంచాయతి ఓటరుజాబితాల్లో తొలగించని మృతుల పేర్లు ▶▶ అవురుపల్లి 3వ వార్డులో మహిళా ఓటరు పేరు " ప " భర్త పేరు " ట" గా ముద్రణ ▶▶ కలకొండ జి.పిలో ఒకే మహిళకు నాలుగు ఓట్లు.. తప్పుల తడకలా ఓటర్ల జాబితా



34 1734 ఎ.సి -పి.ఎస్ - వరుస సంఖ్య. : 83 - 236 - 184
ఓటరు పేరు :ప
భర్త పేరు :ట
వయస్సు :38 లింగము :F
ఇంటి నెంబర్. :4-12
ఎపిక్ XTM1045699

అవురుపల్లి ఓటరు జాబితాలో " ప " గా ముద్రితమైన ఓటరు పేరు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09): ఓటరు జాబితాల సవరణపై బిఎల్‌ఓలు, గ్రామ కార్యదర్శులు మొదలు రెవెన్యూ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారనేందుకు మండలంలోని పలు గ్రామాల ఓటరు జాబితాలే నిదర్శనం. మాడ్గుల మండలం అవురుపల్లి 3వ వార్డులో క మహిళా ఓటరు పేరు " ప " గా ఆమె భర్త పేరు "ట" గా ముద్రించగా ఈ గ్రామపంచాయతికి చెందిన 3 వార్డుల్లో సుమారు 16మంది మృతుల ఓట్లు తొలగింపుకు గురికాలేదు. అదేవిధంగా మండల పరిధిలోని కలకొండ గ్రామపంచాయతి ఓటరు జాబితాల్లో పదుల సంఖ్యలో మృతుల పేర్లు తొలగింపుకు గురికాలేదు అదేవిధంగా ఒక్క మహిళకు నాలుగు ఓట్లు ఉండడం వింతగొలుపుతున్నది. మరికొన్ని చోట్ల ఒకే కుటుంబానికి చెందినవారి ఓట్లు కొందరివి ఓ వార్డులో ఉండగా మరికొందరికి ఇంకో వార్డులో ఓట్లు ఉండడం ఎందువల్లనో అర్థం కాక పలు గ్రామాల ఓటర్లు తలలు పట్టుకుంటున్నారు.ఓటరు జాబితాలు పకడ్బందీగా తయారు చేస్తున్నట్లు ప్రకటించుకునే సంబంధితశాఖల అధికారులు తప్పుల తడకలుగా ముద్రితమైన మండలంలోని వివిధ గ్రామాల ఓటరు జాబితాలపై ఏ విధంగా స్పందిస్తారోనని



కలకొండ ఓటరు జాబితాలో మృతిచెందినవారి పేర్లు తొలగింపుకు నోచుకోనివైనం



కలకొండ ఓటరు జాబితాలో ఒకే మహిళకు నాలుగుచోట్ల ఓటు ఉన్న దృశ్యం

స్థానికులు పేర్కొంటున్నారు. ప్రధానంగా ఇంటింటికి తిరిగి ఓటరు జాబితాల్లో మృతులతో పాటు ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళినవారు, పెళ్ళిలై పుట్టింటి నుండి వెళ్ళినవారి పేర్లు ఓటరు జాబితాల్లో నుండి తొలగించాల్సిన కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యమో లేక పర్యవేక్షించాల్సిన మండల రెవెన్యూ అధికారుల ఉదాసీనతొ కాని మంగళవారం అవురుపల్లి, కలకొండ గ్రామపంచాయతిల ఓటరు జాబితాలను పరిశీలించగా అనేక తప్పులు చోటుచేసుకుని కనిపించాయి.

## అధికారులు ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో రెండో దఫా పంచాయతీ ఎన్నికలు ఈనెల 14న జరగనున్న నేపథ్యంలో అధికారులు ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ145 ప్రెసిడింగ్ అధికారులకు గాను,125 మంది శిక్షణా కార్యక్రమానికి హాజరు కాగా జిల్లా కేంద్రానికి చెందిన మాస్టర్ ట్రైనర్స్ మాధవి, స్వర్ణలత, రమ్య లు ప్రెసిడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు వచ్చిన సందేహాలకు సమాధానాలను ఇస్తూ అవగాహన కల్పించినట్లు ఆమె వివరించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎలాంటి సమస్యలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాండు, మండల కార్యాలయ సిబ్బంది కుమార్, ప్రసన్న, ఝాన్సీ, శ్రీకాంత్, రమేష్, రిటర్నింగ్ ఆఫీసర్స్ శ్రీధర్, అనంత్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాసులు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికి అందుబాటులో ఉంటూ నల్లవారిపల్లి అభివృద్ధికి పాటుపడుతా

▶▶ సర్పంచ్‌గా గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నల్లవారిపల్లి సమగ్రాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి
▶▶ ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో గ్రామరహదారులను బిటిగా మార్చేలా చూస్తాం : నల్లవారిపల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థి మారుపాకుల వెంకటయ్యగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09): ఉమ్మడి అవురుపల్లి గ్రామపంచాయతి నుండి విడిపోయి ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటుకాబడ్డ నల్లవారిపల్లి గ్రామపంచాయతి నూతన సర్పంచ్‌గా తనను గెలిపిస్తే అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని నల్లవారిపల్లి కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థి మారుపాకుల వెంకటయ్యగౌడ్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో మారుమూల గ్రామాలు, తాండాల అభివృద్ధికి పాటుపడుతున్నందున కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో నల్లవారిపల్లి నుండి మాడ్గుల రోడ్డు వరకు, అదేవిధంగా నల్లవారిపల్లి నుండి చంద్రాయన్‌పల్లి రోడ్డుతో పాటు సింగంపల్లి రహదారిను బిటిగా మార్చేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ చిన్నతనం నుండే ప్రజల్లో ఉన్నందున తనకు గ్రామస్థుల సమస్యలు పరిపూర్ణంగా తెలుసునన్నారు. ప్రభుత్వం ద్వారా గ్రామపంచాయతి పరిధిలోని అన్నివార్డుల్లో ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరయ్యేలా చూస్తానని తెలిపారు. ఈనెల 17న ఉదయం7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే పోలింగ్‌లో ప్రజలంతా కత్తెర గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వెంకటయ్యగౌడ్ కోరారు.

# మీ ఓటుతో ఆదరించండి

▶▶ ముడిమ్యాలను అభివృద్ధి చేస్తా ▶▶ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి ▶▶ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) : ముడిమ్యాల కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. పలు హామీలు ప్రజలకు ఇస్తూ ప్రచారం జోరు పెంచారు. మీ ఓటుతో ఆదరించి దీవిస్తే అధికార పార్టీ అండతో ముడిమ్యాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజల వద్దకు వెళ్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ముడిమ్యాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు నన్ను ఆశీర్వాదించి గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలోని సమస్యలను పరిష్కరించి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను తెలుసుకుని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో ఇచ్చిందని, రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతానని తెలిపారు.వృద్ధులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. ముడిమ్యాల గ్రామంలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి లైట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల పక్షానా నిలబడుతానని చెప్పారు. ప్రజాసమస్యల పరిష్కారమే నా లక్ష్యమన్నారు. ప్రజలకు రావాల్సిన ప్రతి పథకాన్ని అందించేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.ప్రచారంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ హరిఫ్ మియా, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె సుదర్శన్‌రెడ్డి, మల్లాని సత్యం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు అంకం శ్రీనివాస్

### అనారోగ్యంతో ఉన్న చిన్నారికి1.5 లక్షలతో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేశారు



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09 ) ప్రార్థించే చేతులకన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న పదానికి నిర్వచనం గా బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నిలిచారు. బండ్లగూడ సర్కిల్ ప్రాంతంలో నివాసముండే మంచు కట్ల శ్రీనివాస్ తన కుమారుడు ని గత కొన్ని నెలల క్రితం వీధి కుక్క కరవడంతో అనారోగ్యంతో మంచానికి పరిమితం అయ్యాడు . తన కుమారుడికి లక్షల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించినప్పటికీ చిన్నారి ఇంకా కోలుకోకపోవడంతో. ఆ తండ్రి నెల నెల హాస్పిటల్ లో వైద్యం చేయించుకోలేక తన ఇంట్లోనే ఒక గదిలో వైద్యుల సూచనల మేరకు కుమారుడికి వైద్యం అందిస్తున్నాడు. ప్రతినెల ఆ తండ్రికి లక్షల్లో ఖర్చు అవుతుండగా చాలామంది దాతలను సహాయం కోరాడు. అయినా కొంతమంది తమకు తోచినంత సహాయం చేసినప్పటికీ ప్రతినెల ఆక్సిజన్ కాన్సంట్రేటర్ కి వెంటి లెటర్ కు ప్రతినెల వేలల్లో ఖర్చు అవుతుండడంతో దాతల సహాయం కొరకు ఎదురుచూస్తున్న బాధితుడికి. తన వంతు సహాయంగా 1.5 లక్షలతో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంకం శ్రీనివాస్ కు చిన్నారి తండ్రి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో గద్దె శంకరయ్య, గాజుల అనంతస్వామి, జక్కు దుర్గేష్, రాపోలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సాకమోల్ల శివ ను గ్రామ ప్రజలు ఆశీర్వదించాలి...

## మాజీ సర్పంచ్ హైదర్





రెగోండి మాజీ సర్పంచ్ హైదర్


పెద్దేముల్ మండల రెగోండి ప్రచారం చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు

ఓటు వేయాలని కోరుతున్నా నాయకులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 09)ః

పెద్దేముల్ మండల రెగోండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ అన్నారు. పెద్దేముల్ మండల రెగోండి పంచాయతి నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివకు ఒక్క అవకాశం ఇవ్వాలని రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల రెగోండి గ్రామంలో మాజీ సర్పంచ్ హైదర్ అధ్వర్యంలో పర్యటించారు. సాకమోల్ల శివకు ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవ చ్చున్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని గుర్తు చేశారు. సర్పంచ్ అభ్యర్థి సాకమోల్ల శివతో పాటు 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్, మాజీ సర్పంచ్ హైదర్‌తో పాటు పలువురు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. భారీ మెజార్టీతో గెలపించాలని పెద్దేముల్ మండల రెగోండి మాజీ సర్పంచ్ హైదర్ ఓటర్లను కోరాడు. మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, గ్రామాలు అభివృద్ధి చెందాయ న్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సాకమోల్ల శివతో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు.

7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి అఫ్రోజ్ హైదర్‌లను మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు.

గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లెలు అన్ని విధాల అభివృద్ధి చెందాయన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# మమత శ్రీనివాస్ గౌడ్ విజయం ఖాయం...

## మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి...


పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామంలో ఇంటింట ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్


ప్రచారం చేస్తున్న మహిళలు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 09)ః

పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామ పంచాయతి బీఆర్ఎస్ పార్టీ నుండి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావెలి మమత శ్రీనివాస్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అడ్కిచెర్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల అడ్కిచెర్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్‌తో పాటు అన్ని వార్డుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గోని గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరిగి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. భారీ మెజార్టీతో గెలపించాలని సీనియర్ నాయకులు ఓటర్లను కోరాడు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హయంలో పల్లెలు, తండాలు, గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి పడుతుందని తెలియచేశారు. బీఆర్ఎస్ పాలనల్లో తప్ప కాంగ్రెస్ పాలనలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డుల అభ్యర్థులను భారీ మెజార్గీతో గెలపించాలని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు.


సర్పంచ్ అభ్యర్థి మమత శ్రీనివాస్ గౌడ్


మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి

గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించాలన్నారు. ముజాహిద్ పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చంద్ర భూపాల్ రావుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీలో చేరిన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా నాయకులు ఆర్. వెంకట్, గ్రామ కమిటీ అధ్యక్షుడు షర్ఫుదిన్, నాయకులు సోమలింగం, గూండా బాలకృష్ణ, చంద్రయ్య, కృష్ణయ్య, బిమ్ భాస్కర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాన్ లోకల్ ఓటర్లను బతిమిలాడుతున్న అభ్యర్థులు

● పంచాయతీ ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా విలువైనదే...

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 9):** పంచాయతీ ఎన్నికల్లో ఒక్క ఓటుకు కూడా సర్పంచ్ స్థానాలను తారుమారు చేసే శక్తి ఉంటుంది. దీంతో అభ్యర్థులు నాన్ లోకల్ ఓటర్లకు ఫోన్‌లు చేసి సంప్రదిస్తున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ఈ నెల 11న జరగనున్నాయి. సర్పంచ్ బరిలో నిలిచిన అభ్యర్థులు సొంత గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు ఉద్యోగాలు, వ్యాపారాల కోసం వెళ్లిన వారికి ఫోన్ చేసి అన్నా బాగున్నారా..ఎక్కడ ఉన్నారు ఎన్నికల్లో సర్పంచ్‌గా, వార్డు మెంబర్‌గా నామినేషన్ వేసి పోటీలో నిలబడ్డామని, పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు గ్రామానికి వచ్చి ఓటు వేసి వెళ్లాలని బతిమిలాడుకుంటున్నారు. రానుపోను ఖర్చులు సైతం భరిస్తామని కొన్ని గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## ప్రత్యేక తెలంగాణకు బాట వేసింది

# సోనియానే - వేముల మహేష్ గౌడ్

### అన్నజిగూడలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** ప్రత్యేక తెలంగాణ సాధన పూర్తిగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయ ఫలితమని కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ అన్నారు. జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్ పరిధి అన్నోజి గూడలో సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఎన్నో ఏళ్ల ఆకాంక్ష నెరవేర్చింది సోనియా గాంధీ సంకల్పమే. రాష్ట్ర ఆవిర్భావ తీర్పు చెప్పింది ఆమె నాయకత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు బద్రి హేమంత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, మహిళ అధ్యక్షురాలు ఎర్ర మాధవి, మహిళ ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, మొదటి వార్డు అధ్యక్షుడు లింగం యాదవ్, సీనియర్ నాయకులు కొంతం శంకర్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నరేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, మెట్టు రమేష్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సులభ ప్రసవానికి యోగా

## పోషకాహారం కీలకం : డాక్టర్ అంజలి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 09):** మేడ్చల్ పట్టణంలోని జంగా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సును ఆర్య జనని స్వామి వివేకానంద ఆరోగ్య కేంద్రం, రామకృష్ణ మఠం వారు సంయుక్తంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి గర్భిణీ స్త్రీలు విశేషంగా హాజరై ఆసక్తిగా వినిపించారు. సదస్సులో చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ అంజలి, యోగా నిపుణురాలు మాధవి, న్యూట్రిషన్ నిపుణురాలు దీప్తి పాల్గొని గర్భధారణ దశలో అనుసరించాల్సిన ఆరోగ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా,డాక్టర్ అంజలి మాట్లాడుతూ,..గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకాహారం, పాటించవలసిన ఆరోగ్య నిబంధనలు, శిశువు ఆరోగ్యకర ఎదుగుదలకు అవసరమైన వ్యాయామాలు, అలాగే సులభ ప్రసవానికి దోహదపడే యోగా ఆసనాలపై సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నచిన్న ఆహారపు అలవాట్ల మార్పులు కూడా గర్భధారణను ఆరోగ్యంగా కొనసాగించడంలో కీలకమని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీపాద వల్లభ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ట్రస్ట్ చైర్మన్ రమేష్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ గుప్తా, శాంతాన్ గుప్తా, నరేందర్ గుప్తా, నరేంద్ర చారి, నరసింహులు పటేల్, ACPDO స్వర్ణలత, అంగన్వాడి సూపర్వైజర్లు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీ కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

చార్మినార్, మేజర్ న్యూస్: టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్, బహదూర్పుర నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో బహదూర్పుర నియోజకవర్గం పరిధిలోని దూద బౌలి డివిజన్ లోనున్న అస్రిత బాలికల హెూమ్ లో కాంగ్రెస్ నాయకురాలు, పార్లమెంటరీ ఛైర్పర్సన్ సోనియా గాంధీ గారి 79వ జన్మదిన వేడుకలను చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. బాలికలతో కలిసి సోనియాగాంధీ జన్మదిన వేడుకల కేక్ ని కట్ చేసిన అనంతరం వారందరితో కలిసి సోనియా గాంధీ ఆరోగ్యాంగా ఉండాలని సామూహిక ప్రార్థన చేశారు. అనంతరం స్కూల్ విద్యార్థులతో కలిసి సహబంతి అల్పాహారం విందు చేశారు. ఈ వేడుకలకు అతిధి గా హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైఫుల్లాహ్, హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుమారి జ్యోతి శెట్టి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ బోనాలు శ్రీకాంత్, దూద బౌలి డివిజన్ అధ్యక్షులు భాను చందర్ యాదవ్, కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం గ్రామ ప్రజలకు అంకితం

**▸▸ గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం ▸▸ సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల ప్రజలకు నా జీవితం అంకితమని, మరోసారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తానని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గొల్లపల్లి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్‌లు, వీధి దీపాలు, యువతకు క్రీడలో, ఉపాధి అవకాశాల్లో ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. గ్రామంలో అవసరమైనప్పుడు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు అందించడమే పనిగా పెట్టుకుంటానని తెలిపారు. నన్ను ఆశీర్వాదించి ఓటు వేస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. రెండు గ్రామాలు అభివృద్ధి జరగలంటే అనుభవం ఉన్న తనను గెలిపించాలని, గతంలో సర్పంచ్‌గా గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాలను అభివృద్ధి చేశానని చెప్పారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరిగెత్తేలా శ్రీనివాస్‌గౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో రెండు గ్రామాల ప్రజలు మద్దతు తెల్పడంతో గెలుపు ధీమాతో ఉన్నారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

## మాడ్గుల మండలంలో మూడు గ్రామపంచాయతిలు ఏకగ్రీవం




కొర్రతాండ, పల్లెతాండ, సండ్రాల్లగడ్డతాండ జి.పిల ఏకగ్రీవ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09): మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలకు గాను మూడు జి.పిల పాలకవర్గాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొర్రతాండ, పల్లెతాండలతో పాటు సండ్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతిలు ఏకగ్రీవం కాగా కొర్రతాండ సర్పంచ్, ఉపసర్పంచ్‌లుగా కొర్ర జబ్బర్‌లాల్, కొర్ర బాలు, వార్డుసభ్యులు కొర్ర లక్పతి, రాందాస్, బాల్య, కొర్ర నీల, స్వరూప, సునిత, సంతోషలు ఎన్నిక కాగా పల్లెతాండ సర్పంచ్, ఉపసర్పంచ్‌లుగా ఇస్లావత్ సరితదేవిలాల్, కేతావత్ సేవనాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా సండ్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతి సర్పంచ్‌గా సబావట్ జైపాల్‌నాయక్, ఉపసర్పంచ్‌గా ఇస్లావత్ నీలతో పాటు వార్డుసభ్యులుగా రాత్లావత్ జ్యోతినర్యానాయక్, రజినీ జోజిరెడ్డి, లూర్ధురెడ్డి, సభావట్ బుజ్జీ హరిలాల్‌నాయక్, సభావట్ జగ్నానాయక్, సభావట్ జవహర్‌లాల్‌నాయక్, సభావట్ బుజ్జీ బీచ్యనాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కొర్రతాండ ఏకగ్రీవ జి.పిలో మిన్నంటిన సంబురాలు

**మాజీ వైస్ ఎంపిపి శంకర్‌నాయక్, నాయకుల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి ఘనసత్కారం**



ఏకగ్రీవ సంబురాల్లో కొర్రతాండ గ్రామపంచాయతి నూతన పాలకవర్గం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09): మాడ్గుల మండలం కాట్రగానితాండ గ్రామపంచాయతి నుండి విడిపోయి గత యేడాది నూతన జి.పిగా ఏర్పాటుకాబడ్డ కొర్రతాండ గ్రామపంచాయతిలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులను తాండవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో మంగళవారం మాజీ వైస్ ఎంపిపి కొర్ర శంకర్‌నాయక్, నాయకులు కొర్ర లచ్చు, కొర్ర చందర్‌ల ఆధ్వర్యంలో ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికైన కొర్ర జబ్బర్‌లాల్, ఏకగ్రీవ ఉపసర్పంచ్ కొర్ర బాలు, వార్డుసభ్యులు కొర్ర లక్పతి, రాందాస్, బాల్య, కొర్ర నీల, స్వరూప, సునిత, సంతోషలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాండవాసులు, నాయకులు నూతన పాలకవర్గాన్ని శుభాకాంక్షలతో ముంచెత్తి అభినందించారు.

# ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి

**▸▸ కుమ్మెర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ▸▸ సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 8) ః ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే కుమ్మెర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కుమ్మెర గ్రామ సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం కుమ్మెర గ్రామంలో మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. పుట్టిన ఊరుకు సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్‌గా పోటీ చేస్తున్నాని, గ్రామ ప్రజలు ఆశీర్వాదించి దీవించి సర్పంచ్‌గా గెలిపించాలని వేడుకున్నారు. నా గ్రామ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. నావంతు బాధ్యతగా నీతి, న్యాయం, ధర్మం కోసం కట్టుబడి ఉంటానని, కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడుతానని చెప్పారు. గతంలో తాను 5ఏళ్లు వార్డు సభ్యునిగా, 5ఏళ్లు ఉపసర్పంచ్‌గా ఉండి గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందించానని చెప్పారు. ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని మీరు ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ కోసం పనిచేస్తానని చెప్పారు. మన గ్రామానికి సేవ చేయాలనే పరితపిస్తూ అభివృద్ధి, సంక్షేమం నా నినాదమన్నారు. గ్రామంలో అందరిని కలుపుకుని పనిచేస్తానని, మీ ఇంటి బిడ్డగా దీవించాలని, ఓటుతో నాకు మద్దతు తెలిపి మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్ ప్రచారంలో దూసుకుపోవడంతో ప్రత్యర్థులకు ఓటమి భయం పట్టుకుంది. చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్ గెలుపే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. గ్రామస్తులు వారికి నీరాజనాలు పలుకుతూ మా ఓటు మీకే అంటూ హామీ ఇస్తున్నారు.

# కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు -దేశమోళ్ల ఆంజనేయులు



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అమరణ నిరాహర దీక్షతోనే అప్పటి యూపీఏ ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిందని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు అన్నారు. తెలంగాణ ప్రకటన సందర్భంగా మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని, కేసీఆర్ అమరణ నిరాహార దీక్ష చేపట్టి అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించేలా చేశారన్నారు. పదేళ్ల పాటు కేసీఆర్ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందన్నారు. ఆరు గ్యారంటీల అమలులో విఫలమై ప్రజలను ఇబ్బందుల పాలు చేసిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ పబ్బాం గడుపుతుందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకుని కేసీఆర్‌కు బహుమతి ఇవ్వాలన్నారు. రాష్ట్ర సాధనలో అమరులైన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ బ్యాగరి నర్సింలు, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మంగలి వెంకటేష్, చాకలి కృష్ణ, అబ్దుల్ గని, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు మాణిక్యరెడ్డి, మాధవరెడ్డి, మహేందర్, రాంప్రసాద్, ప్రభాకర్, చందు, మాల సత్తయ్య, గుండెనోళ్ల మాణిక్యం, దండు సత్తి తదితరులు ఉన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

# పదవుల కోసం పార్టీ మారే వాళ్లు కావాలా...
# ప్రజల కోసం పనిచేసే బుజ్జమ్మ కావాలా

● ప్రజలు ఆలోచించి మీ అమూల్యమైన ఓటు వేయండి ● ప్రతి పక్ష నాయకులు చెప్పె మాటలు నమ్మకండి ● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** పదవుల కోసం పార్టీలు మారే నాయకులకు పంచాయతి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు.మంగళవారం గ్రామ పంచాయతి ఎన్నికల సందర్భంగా పెద్దేముల్ మండల కేంద్రంలో చివరి రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పదవుల కోసం పార్టీలు మారే నాయకులు కావాలా ... ప్రజల కోసం పనిచేసే పడగల్ల బుజ్జమ్మ కావాలా ఆలోచించాలన్నారు. రెండేళ్ల తరువాత ఓట్ల కోసం ప్రజల్లోకి వచ్చె నాయకులకు పెద్దేముల్ ప్రజలు ఓటుతో సమాధానం ఇవ్వాలన్నారు.

ఎద్దేముల్ సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మకు భారీ మెజార్టీతో గెలపించాలని ఎమ్మెల్యే తెలియచేశారు. ఎమ్మెల్యేగా రాజభవనం కట్టుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రజలకు ఎవరికైన ఇళ్లు కట్టించాడని ప్రశ్నించారు.పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకులు కనీసం తాండూరు –హైద్రాబాద్ రోడ్డు వేయడానికి చేతకాలేదన్నారు.

ప్రతి పక్ష పార్టీలు చేప్పె మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తెలియ చేశారు. రెండేళ్ల పాలనలో రేషన్ కార్డులు, సన్న బియ్యం,ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ చీరలు, రుణమాఫీతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి తప్ప ఇతర పార్టీలకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్, సర్పంచ్ అభ్యర్థి పడగల్ల బుజ్జమ్మ, జిల్లా యువ నాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప,నాయకులు కోహీర్ రవి శంకర్, ప్రవీన్‌కుమార్, శోభరాణి, రియాజ్, ఆనందచారీ, నర్సిములు, విద్యాసాగర్, గోపాలకృష్ణ, రాము నాయక్, సాకలి రాములుతో పాటు తదితరులు పల్గోన్నారు.

## కుల్కచర్ల మండలంలో నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం..



దాస్య నాయక తండా సర్పంచ్ కవిత రాజు నాయక్.



ఎత్తు కాల్వ తండా సర్పంచ్ సీతారాం నాయక్.



తిరుమలాపూర్ సర్పంచ్ వార్ల మాధవి.



బొటా నాయక్ తండా సర్పంచ్ సంతోష్ నాయక్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) :** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా కుల్కచర్ల మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీలు ఉండగా నాలుగు గ్రామపంచాయతీల సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని దాస్య నాయక్ తండ సర్పంచ్ కవిత రాజు నాయక్, ఎత్తుకాల్వ తండా సర్పంచ్ సీతారామ్ నాయక్, తిరుమలాపూర్ వార్ల మాధవి, బొట్యా నాయక్ తండా సంతోష్ ను ఆయా గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు, ఎమ్మెల్యే నిధుల ద్వారా 10లక్షలు మొత్తం 20 లక్షల రావడంతో గ్రామ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అవుతుందని అంటున్నారు.

## విజయ దివస్ వేడుకల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):** మేడ్చల్ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. విజయ దివస్‌ను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం రోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు మాట్లాడుతూ,.. .కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ద్వారానే తెలంగాణ ఆవిర్భావానికి తొలి అడుగు పడిందని, వారి త్యాగ ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. అందుకే ప్రతీ సంవత్సరం విజయ దివస్‌ను గౌరవప్రదంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ,.. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అభివృద్ధి రాష్ట్రంగా నిలిచిందని, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రుణమాఫీ, కల్యాణ లక్ష్మి వంటి ఎన్నో పథకాల ద్వారా గ్రామీణ పేదరికాన్ని తగ్గించి సమానత్వం తీసుకొచ్చారని తెలిపారు. అయితే గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం తిరోగమనం వైపు సాగుతుందని, అభివృద్ధి ఏ రంగంలోనూ కనిపించడం లేదని విమర్శించారు. మేడ్చల్ మున్సిపాలిటీలో రోడ్లు, పారిశుద్ధ్యం, మంచినీరు వంటి మౌలిక వసతులు సరిగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
## ముఖ్యఅతిథిగా పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేసిన వేముల మహేష్ గౌడ్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 09):** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘట్‌కేసర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిళ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఆయన చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచ్చేందర్ రెడ్డి, ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, ఆయా సెల్‌ల జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రతీకగా తెలంగాణ తల్లి ప్రతిష్ఠ
### కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లిస్వాభిమానానికి నూతన స్ఫూర్తి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 09):** "ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు"లో భాగంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఘనంగా ఆవిష్కరించారు. ఆవిష్కరణతో కలెక్టరేట్ ప్రాంగణం తెలంగాణ సాంస్కృతిక వైభవంతో సందడి చేసింది. జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంత రం తెలంగాణ తల్లి ప్రతిమకు పూలహారాలు సమర్పించి గౌరవ నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ,.."ప్రజా సంక్షే మం, పారదర్శక పరిపాలనను ప్రతి పౌరుడికి చేరువ చేయడమే ప్రజా పాలన విజయోత్సవాల ప్రధాన లక్ష్యం. తెలంగాణ తల్లి విగ్రహం మన సంస్కృతి, స్వాభిమానం, అభివృద్ధి ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ప్రజల సేవే మా అగ్ర ధ్యేయం. ప్రజల సహకారం పరిపాలనను మరింత బలోపేతం చేస్తోం ది" అని తెలిపారు. తదనంతరం తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ప్రజా పాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిబింబించే పాటలు, నృత్యాలతో కార్యక్రమాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు.

## జిల్లా మున్నూరు కాపు ఎన్నికలను విజయవంతం చేయండి
## రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (డిసెంబర్,09):** మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు ఎన్నికలలో మున్నూరు కాపులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. లిమంగళవారం శామీర్ పేట ప్రెస్ క్లబ్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ.... ఈ నెల 12 తారీఖున అలియా బాద్ చౌరస్తాలోని శుభం గార్డెన్ లో మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు ఎన్నికలు జరుగుతాయని, ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఎన్నికల నిర్వహణ ఉంటుందని, తర్వాత విజయోత్సవ సభ నిర్వహిస్తామని ఈ సభలో రాష్ట్ర మున్నూరు కాపు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి పోతాంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్, సంయుక్త కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, కార్యనిర్వాహన కార్యదర్శులు గొనే శ్రీనివాస్ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్,శామీర్ పేట మండల మున్నూరు కాపు అధ్యక్షులు చాట్ల నర్సింగ్ రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఆర్య వైశ్య భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి : సంఘం వినతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,9):** ఆర్య వైశ్య సమాజ అభివృద్ధికి అవసరమైన ఆర్య వైశ్య భవన నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని స్థలం కేటాయించాలని కుత్బుల్లాపూర్ చింతల్ ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకు వారు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ మండలం చింతల్‌లోని ప్రభుత్వ సర్వే నెంబర్ 259లో ఉన్న 40 గుంటల భూమిలో కనీసం 1500 గజాల స్థలాన్ని ఆర్య వైశ్య భవన నిర్మాణం కోసం కేటాయించాలని సంఘం అధ్యక్షుడు జూలూరి విజయ్ గుప్తా ప్రభుత్వాన్ని కోరారు. సమాజ సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక అభివృద్ధి, యువతకు మార్గదర్శక వేదికల ఏర్పాటుకు ఈ భవనం కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభురాజు గుప్తా, కోశాధికారి ఇల్లెందుల కృష్ణకుమార్ గుప్తా, గౌరవ సలహాదారుడు ఇడుకుల కృష్ణమూర్తి గుప్తా, నేతి జగన్నాథం గుప్తా, విరేందర్ గుప్తా, నారాయణప్రసాద్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, ఆంజనేయులు గుప్తాతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.